అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



6

టూరిజం అభివృద్ధి ఎప్పటికీ అవసరమే

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
J V NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -28 గురువారం 27 మార్చి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Disircts

# కమీషన్ల కలకలం





**కేటీఆర్ వ్యాఖ్యలపై అసెంబ్లీలోదుమారం**

**ఒళ్లు దగ్గరపెట్టుకొనిమాట్లాడాలన్న డిప్యూటీ సీఎం భట్టి**

**కేటీఆర్ క్షమాపణలు చెప్పాలనిడిమాండ్**

**కెటిఆర్ వ్యాఖ్యలనురికార్డుల నుంచి తొలగించిన స్పీకర్**

**నిరసనగా బిఆర్ఎస్ సభ్యుల వాకౌట్**

**అసెంబ్లీ ప్రాంగణంలో బైఠాయింపు**

హైదరాబాద్ మార్చి25(జర్నలిస్ట్ వార్త): శాసన స భలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు దుమారాన్ని రేపాయి. రా ష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్టర్లు చేపట్టిన పనుల్లో 30శాతం కమిషన్లు తీసుకుంటున్నారని ప్ర భుత్వంపై కెటిఆర్ సంచలన వ్యాఖ్యలు చే శారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న నేతలు అ సెంబ్లీలో ఆ విషయంపై బహిరంగంగా చ ర్చించుకుంటున్నారని సభలో ప్రస్తావించా రు. 30 శాతం కమిషన్లు తీసుకుని బిల్లులు చేస్తున్నారని, సచివాలయం వద్ద ఆందోళనలు చేస్తున్నారన్న ఆయన మాటలపై అధికార పక్షం భగ్గుమంది. కేటీఆర్ వ్యాఖ్యల పై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీ వ్రంగా స్పందించారు. నిరాధార ఆరోపణ లు చేసిన కేటీఆర్ క్షమాపణ చెప్పాలని, బీ ఆర్ఎస్ సభ్యులు ఒళ్లు దగ్గరపెట్టుకుని మా ట్లాడాలని హెచ్చరించారు. బిఆర్ఎస్ సభ్యులకు వ్యతిరేకంగా సభలో కాంగ్రెస్ సభ్యు లు నినాదాల చేశారు. **మిగతాది 2లో...**

# ఉప ఎన్నికలు రావు

## బీఆర్ఎస్ హయాంలో రానివి ఇప్పుడెలా వస్తాయి?..

## శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**అప్పుడున్న రాజ్యాంగమే ఇప్పుడుంది**

**కటీఆర్, హరీశ్‌ల దుష్ప్రచారం**

**పెట్టుబడులను అడ్డుకునేందుకు యత్నిస్తున్నారు..**

**వారి పోటీ తలనొప్పిగా మారింది**

**గచ్చిబౌలిలో ఓ వ్యక్తికి గతంలో ఇచ్చిన భూమిని సుప్రీంలో గెలిచి స్వాధీనం చేసుకున్నాం**

**విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేద్దాం**

**ప్రమాణాలు పడిపోవడం ఆందోళనకరం**

**ఉపాధ్యాయులతో కొట్లాడే శక్తి నాకు లేదు**

**వ్యవస్థ బలోపేతానికి సహకరించాలి: సీఎం**

హైదరాబాద్, మార్చి25(జర్నలిస్ట్ వార్త): రాష్ట్రంలో ఉప ఎన్నికలు వచ్చే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలెవరూ ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వచ్చే వారమే రాష్ట్రంలో ఉప ఎన్నికలు వస్తాయంటూ బీఆర్ఎస్ నేతలు ఊదరగొడుతున్నారని, కానీ.. ఎట్టి పరిస్థితుల్లోనూ రావని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో ఉన్న రాజ్యాంగమే ఇప్పుడు కూడా ఉందని, స్పీకర్ వ్యవస్థ, చట్టం అవే ఉన్నాయని, ఏవీ మారలేదని గుర్తు చేశారు. అలాంటిది.. బీఆర్ఎస్ హయాంలో పార్టీలు మారిన నేతల విషయంలో రాని ఉప ఎన్నికలు ఇప్పుడెలా వస్తాయని ప్రశ్నించారు. బుధవారం శాసనసభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇక బెట్టింగ్ యాప్‌లు, ఆన్‌లైన్ గేమ్‌లపై కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని సీఎం తెలిపారు. వీటి నిరోధానికి, నిషేధానికి ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఆన్‌లైన్ బెట్టింగ్, ఆన్‌లైన్ రమ్మీలకు ప్రచారం చేసినా, నిర్వహించినా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. బీఆర్ఎస్ హయాంలో ఆన్‌లైన్ గేమ్స్ నిషేధానికి చట్టం చేసినప్పటికీ.. అమల్లో తీవ్ర నిర్లక్ష్యం జరిగిందని ఆరోపించారు. గుట్కా వంటి నిషేధిత పదార్థాల సరఫరా పెరిగిందన్నారు. గత చట్టంలో ఇటువంటి కేసులకు రెండేళ్ల వరకే జైలుశిక్ష ఉందని, దానిని సవరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. **మిగతాది 2లో...**

## భారీ సంఖ్యలో చెట్ల నరికివేత 'హత్య'తో సమానమే



**తాజ్ ట్రాపెజియం జోన్ లో 454 చెట్లను కొట్టేయించిన వ్యాపారిపై సుప్రీంకోర్టు సీరియస్**

**ఆ చెట్లను తిరిగి పెంచడానికి కనీసం వందేళ్లు పడుతుందని వ్యాఖ్య**

**ఒక్కో చెట్టుకు రూ.1 లక్ష చొప్పున జరిమానా చెల్లించాలని ఆదేశం**

2లో.

# భూభారతితో ఎన్నికలకు వెళ్తాం

## రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్: మార్చి25(జర్నలిస్ట్ వార్త): భూ భారతిపై అసెంబ్లీలో మాటల యుద్ధం కొనసాగింది. ధరణి, భూ భారతి అం శంపై కాంగ్రెస్, బిఆర్ఎస్ శాసనసభ్యుల మధ్య మాటల తూటాలు పేలాయి. తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో భా గంగా బుధవారం సభలో ధరణి , భూ భారతి పై చర్చ ఆ సక్తికరంగా కొనసాగింది. అధికార, విపక్ష నేతల పరస్పర ఆరోపణలతో సభ దద్దరిల్లింది. బుధవారం శాసనసభలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోపాటు మంత్రి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. **మిగతాది 2లో...**

# కుప్పకూలిన భవనం

**భద్రాచలంలో నిర్మాణంలో ఉన్నఆరు అంతస్తుల భవనం కూలి ఇద్దరు మృతి**

**శిథిలాల కింద మరికొంత మంది -కాపాడండి అంటూ ఆర్తనాదాలు**



భద్రాద్రి మార్చి25(జర్నలిస్ట్ వార్త): భద్రాచలం పట్టణంలో బుధవారం మధ్యాహ్నం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. భద్రాద్రి రామాలయానికి అతి సమీపంలో ఉన్న వీధిలో నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనం కూలి ముగ్గురు మృతి చెందినట్లు తెలుస్తోంది. మరో నలుగురు శిథిలాల కింద ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. అర్చకత్వం చేసుకునే ఓ వ్యక్తి ఈ నిర్మాణాలు చేపట్టినట్లు సమాచారం. శిథిలాలు తొలగిస్తేనే కానీ ప్రమాద తీవ్రతను చెప్పలేమని అధికారులు అంటున్నారు. **మిగతాది 2లో...**

## జుక్కల్ ని ఉన్నత పాఠశాలలో10వ తరగతి గణిత ప్రశ్నలు లీకేజ్ కలకలం



బాన్సువాడ: మార్చి25(జర్నలిస్ట్ వార్త): కామారెడ్డి జిల్లా మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 10వ తరగతి గణిత ప్రశ్నలు లీకేజ్ కలకలం సృష్టించింది. గణితం ప్రశ్న పత్రంలోని 13, 14, 15, 16, 17 ప్రశ్నలను ఓ విద్యార్థి కాగితంపై రాసి వాటర్ మ్యాన్ సహకారంతో బయటకు పంపించాడని తెలిసింది. ఆ వాటర్ మ్యాన్ దానిని ఆ విద్యార్థి తండ్రికి అప్పగించగా.. అది సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఘటనపై విచారణ చేపట్టిన బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా విద్యాశాఖాధికారి రాజు, అడిషనల్ ఎస్పీ నరసింహా రెడ్డి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జుక్కల్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. కాగా పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ డిపార్టమెంట్ అధికారిని సస్పెండ్ చేసినట్లు తెలిసింది.

## లోక్‌సభలో ప్రతిపక్ష గొంతు నొక్కే కుట్ర



**స్పీకర్ సభ నడిపే తీరు ఇది కాదు**

**మీడియాతో విపక్షనేత రాహుల్**

న్యూఢిల్లీ, మార్చి25(జర్నలిస్ట్ వార్త): లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ స్పీకర్ ఓం బిర్లా తీరుపై మండిపడ్డారు. స్పీకర్ సభ నడుపుతున్న తీరు సరిగ్గా లేదని, ఇది అప్రజాస్వామికమని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నిసార్లు అభ్యర్థించినా స్పీకర్ తనకు మాట్లాడే అవకాశం ఇవ్వడంలేదని రాహుల్ ఆరోపించారు. రాహుల్ గాంధీ బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. 'సభలో ఏం జరుగుతుందో నాకు తెలియదు. నాకు మాట్లాడే అవకాశం ఇవ్వమని స్పీకర్‌ని ఎన్నిసార్లు అభ్యర్థించినా.. నాకు మాట్లాడేందుకు మైక్ ఇవ్వడం లేదు. సభను నడిపే పద్ధతి ఇది కాదు. **మిగతాది 2లో...**

# బెట్టింగ్ యాప్‌లపై విచారణ కోసం ప్రత్యేక టీం

**ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లపై రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు**

**నిషేధం విధించినప్పటికీ సరైన చర్యలు తీసుకోలేదన్న ముఖ్యమంత్రి**

**బెట్టింగ్ యాప్‌ల పై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందన్న రేవంత్ రెడ్డి**



హైదరాబాద్: మార్చి25(జర్నలిస్ట్ వార్త): గేమింగ్, బెట్టింగ్ యాప్‌లపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లపై మాజీ మంత్రి హరీశ్ రావు లేవనెత్తిన అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ప్రభుత్వం 2021లో ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లపై నిషేధం విధించినప్పటికీ సరైన చర్యలు తీసుకోకపోవడం వల్ల ఇటీవల రాష్ట్రంలో పలు ఘటనలు చోటు చేసుకున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో గత కొద్దిరోజులుగా జరుగుతున్న ఘటనలపై కాంగ్రెస్ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఆన్‌లైన్ రమ్మీ వంటి ఇతర గేమ్‌ల నిరోధానికి, నిషేధానికి ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు.

**మిగతాది 2లో...**

# అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలి



పాస్టర్ ప్రవీణ్ కుమార్ మృతి...

చంద్రబాబు కీలక ఆదేశాలు

రోడ్డు ప్రమాదంలో పాస్టర్ మృతి

పాస్టర్ మృతిపై అనుమానాలు ఉన్నాయంటూ క్రైస్తవ సంఘాల ఆందోళన

# కమీషన్ల కలకలం

(మొదటి పేజీ తరువాయి)
తాము 30 శాతం క మీషన్లు తీసుకున్నట్లుగా నిరూపించాలని డి ప్యూటీ సిఎం భట్టి విక్రమార్క కెటిఆర్‌కు సవాల్ విసిరారు. బుధవారం సభ ప్రారం భం కాగానే ముందుగా శాసన సభలో బడ్జె ట్ పద్దులపై చర్చలో భాగంగా బిఆర్ఎస్ సభ్యుడు పల్లారాజేశ్వర్‌రెడ్డి ప్రభుత్వం పని తక్కువ ప్రచారం ఎక్కువని మాట్లాడారు. దీన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి త ప్పుపట్టారు. ఇలాంటి చవకబారు మాటలు మానుకోవాలని హితవుపలికారు. ఇదే అం శంపై కేటీఆర్ జోక్యం చేసుకుని మంత్రులు ప్రతిసారీ సభ్యుల ప్రసంగాలకు అడ్డు తగలవద్దంటూనే ఈ ప్రభుత్వంలో కమీషన్లు లేకుండా పనులు జరగడం లేదని వ్యాఖ్యానించారు. మంత్రులు అంత ఎగ్జైట్ అయి మాట్లాడితే ఎలా? ప్రతిపక్షానికి ప్రభుత్వా న్ని ప్రశ్నించే స్వేచ్ఛ ఉంది. మీరు నెరవేర్చ ని హామీలు, పథకాలపైనే మాట్లాడుతున్నామని,మంత్రుల లాగే తాము కూడా రెచ్చగొట్టాలంటే ఆ పని చేయవచ్చని కెటిఆర్ అన్నారు.30 శాతం కమీషన్లు అని వాళ్ల ఎమ్మెల్యేలే అంటున్నారని, 20 శాతం కమీషన్లని సచివాలయంలో ధర్నాలు చేస్తున్నారని బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం చోటుచేసుకుంది. సభలో అధికార కాంగ్రెస్, బిఆర్ఎస్ సభ్యుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ దశలో కెటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కౌంటర్ ఇచ్చారు. శాసనసభను, రాష్ట్రాన్ని తప్పుదోవపట్టిస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. 30 శాతం కమిషన్ అంటున్న కేటీఆర్ నిరూపించాలని ఛాలెంజ్ విసిరారు. లేదంటే సభకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మీ పాపం వల్ల బిల్లులు రాక గుత్తేదారులు ఏడుస్తున్నారని బీఆర్ఎస్ నేతలనుద్దేశించి చెప్పారు. తాము ప్రస్తుతం బిల్లుల చెల్లింపులను సరిచేస్తున్నామని వివరించారు. బిఆర్ఎస్ సభ్యులు కేటీఆర్ వ్యాఖ్యలను స్పీకర్ ప్రసాద్ కుమార్ రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించారు. తమకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని బిఆర్ఎస్ సభ్యుల డిమాండ్‌ను తోసిపుచ్చడంతో వాళు సభ నుంచి వాకౌట్ చేసి అసెంబ్లీ ప్రాంగణంలో నిరసనకు దిగారు.

### అడ్డగోలు ఆరోపణలు చేయడం సరికాదు : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

కేటీఆర్ గౌరవంగా మాట్లాడుతారని తాను ఊహించానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కేటీఆర్ సభనే కాదు రాష్ట్రాన్ని కూడా తప్పుదోవపట్టిస్తున్నారని, అభయహస్తం పేరుతో అడ్డగోలుగా ప్రకటనలు ఇచ్చారని కేటీఆర్ అనడం సరి కాదన్నారు. రూ.4 కోట్లు ఇచ్చి రూ.40 కోట్లు ఇచ్చినట్టు ప్రచారం చేసుకుంటున్నారని పల్లా అన్నారని, తాము ప్రకటనలు ఇచ్చినట్టు పల్లా రాజేశ్వర్‌రెడ్డి చూశారా? అని ప్రశ్నించారు. నిరాధార ఆరోపణలతో పల్లా సభను తప్పుదోవపట్టించారని, 30 శాతం కమీషన్ తీసుకుంటున్నారని కేటీఆర్ అంటున్నారన్నారు. బిఆర్ఎస్ హయాంలో రూ.40 వేల కోట్ల పనులు చేసి బిల్లులు చెల్లించలేదని, కెటీఆర్ తన ఆరోపణలు నిరూపించాలని సవాల్ చేశారు. నిరూపించని పక్షంలో కేటీఆర్ క్షమాపణ చెప్పాలని, మైకు ఉందని అడ్డగోలు ఆరోపణలు చేయడం సరికాదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.

# ఉప ఎన్నికలు రావు

(మొదటి పేజీ తరువాయి)
ఆన్‌లైన్ రమ్మీ, గేమ్స్‌కు ప్రచారం కల్పించిన వారిని విచారించామని తెలిపారు. అయితే కేవలం ప్రచారం కల్పించిన వారిని విచారించడం వల్ల సమస్య పరిష్కారం కాదని, అందుకే సిట్‌ను ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు.

ఆన్‌లైన్ బెట్టింగ్, నేరాల్లో ఏ రకమైన భాగస్వామ్యం ఉన్నా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆన్‌లైన్ బెట్టింగ్ అంతర్జాతీయ నేరంగా మారిందని సీఎం రేవంత్ అన్నారు. నేరం జరిగిన తర్వాత సర్కారు స్పందించే తీరే చాలా ముఖ్యమన్నారు. ఎంఎంటీఎస్ రైలు అత్యాచార ఘటన తెలియగానే అప్రమత్తమయ్యామన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని కొందరు విమర్శలు చేస్తున్నారని తప్పుబట్టారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఓఆర్ఆర్ వద్ద వెటర్నరీ డాక్టర్ ఘటన, నడిరోడ్డుపై న్యాయవాద దంపతుల హత్య, సింగరేణి కాలనీలో చిన్నారిపై హత్యాచారం, జూబ్లీహిల్స్ పబ్‌లో ఓ యువతిపై రేప్ లాంటి ఘటనలు జరిగాయని సీఎం గుర్తు చేశారు. 2020లో అత్యాచారాల్లో దేశంలోనే తెలంగాణ నాలుగో స్థానంలో ఉందన్నారు. జూబ్లీహిల్స్ పబ్ రేప్ ఘటనలో ఓ బీఆర్ఎస్ నేత కొడుకు ఉన్నాడని, అలాగే ఓ మంత్రి కుమారుడి ప్రమేయం కూడా ఉన్నట్లు ప్రచారం జరిగిందని అన్నారు. తమ ప్రభుత్వం నేరగాళ్లపై కఠినంగా, బా?ధితులపై సానుభూతితో ఉంటుందని సీఎం చెప్పారు. రాష్ట్రంలో వ్యసనాలకు తావు లేదని, జూదం, గంజాయి, కోడి పందేలు ఇక్కడ ఇప్పుడు నడవవని స్పష్టం చేశారు. ఇక ఎమ్మెల్యేలు పార్టీ మార్పునకు సంబంధించి గతంలోని విధానాలే ఇప్పుడూ ఉన్నాయని, అదే సంప్రదాయాన్ని తామూ అనుసరిస్తామని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విపక్ష నేతలను చేర్చుకుని మంత్రి పదవులు కూడా ఇచ్చిందని, తాము అలా చేయలేదని అన్నారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సభ్యుడు హరీశ్‌రావు కల్పించుకుని, 'కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తారా..' అని అన్నారు. దీంతో.. కేసీఆర్ అడుగు జాడల్లో నడిస్తే తాము మడుగులో పడతామని సీఎం వ్యాఖ్యానించారు. ఉప ఎన్నికలు వస్తున్నట్లు, తానే అభ్యర్థినంటూ ఒకాయన ప్రచారం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. గతంలో మంచి దుస్తులు వేసుకుంటే ఆయన ఉద్యోగం ఊడుతుందని చెప్పానని, తాను చెప్పినట్లుగానే ఆయన మంత్రి పదవి పోయిందని అన్నారు. తమ దృష్టి ఉప ఎన్నికలపై లేదని, ఉపాధి, ఉద్యోగాలు, శాంతిభద్రతలు, అభివృద్ధిపైనే ఉందని చెప్పారు. బీఆర్ఎసపై తమకు ద్వేషం లేదని, కానీ.. క్షణికావేశంలో యాసిడ్ దాడులకు తెగబడినట్లుగా మాట్లాడితే నియంత్రిస్తామని అన్నారు.

#### పెట్టుబడులను అడ్డుకునే ప్రయత్నం..

రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని ప్రచారం చేస్తూ.. పెట్టుబడులు రాకుండా అడ్డుకుంటున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. రాష్ట్రం దివాళా తీస్తే బీఆర్ఎసకు సంతోషమా? అని ప్రశ్నించారు. శాంతిభద్రతల విషయంలో కఠినంగా ఉండడం వల్లే పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రతిష్ఠ మసకబారేలా బీఆర్ఎస్ వ్యవహరిస్తోందని, అభివృద్ధిపై ఆ పార్టీ యాసిడ్ దాడి చేస్తోందని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేతలకు రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమని, అధికార కాంక్షతో ఎలాంటి అసత్య ప్రచారాలకైనా తెగబడతారని ఆరోపించారు. అధికారం లేకపోతే బతకలేమన్న ధోరణిలో ఆ పార్టీ ఉందన్నారు. శాంతిభద్రతల విషయంలో ఎక్కడా రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. గతంలో ప్రతిపక్ష నేతగా జానారెడ్డి రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా అధికార పక్షానికి సలహాలు, సూచనలు ఇచ్చారని, ఆయన బాటలో బీఆర్ఎస్ నడవాలని సూచించారు. సాధారణ ఎన్నికలకు మరో నాలుగేళ్ల సమయం ఉన్నా.. ఇప్పుడే ఎన్నికలు వచ్చినట్లు, తాము అధికారంలోకి రాబోతున్నామన్నట్లు బీఆర్ఎస్ కలలు కంటోందని సీఎం రేవంత్ విమర్శించారు. బీఆర్ఎసలో ఒకాయన ఉదయం ప్రెస్‌మీట్ పెడితే, మరొకరు సాయంత్రం ట్విటర్‌లో పోస్టు చేస్తాడని, వారిద్దరి (కేటీఆర్, హరీశ్‌రావు) మధ్య పోటీ తమకు తలనొప్పిగా మారిందని రేవంత్ వ్యాఖ్యానించారు. సీఎంగా తాను అందరు ఎమ్మెల్యేలకూ అందుబాటులో ఉంటానని, గజ్వేల్ ఎమ్మెల్యే వచ్చినా ఆయన సమస్యను పరిష్కరిస్తానంటూ కేసీఆర్‌నుద్దేశించి వ్యాఖ్యానించారు. ఉత్తుత్తి, ఊదరగొట్టే బడ్జెట్ పెడితే రూ.4 లక్షల కోట్లు దాటేదని, కానీ.. తాము బీఆర్ఎస్ సర్కారులా కాకుండా వాస్తవికత ఆధారంగా బడ్జెట్ పెట్టామని అన్నారు.

#### గచ్చిబౌలి భూమి.. బిల్లీరావు నుంచి స్వాధీనం

గచ్చిబౌలిలోని భూములను ఉమ్మడి రాష్ట్రంలో బిల్లీరావు అనే వ్యక్తికి ఇచ్చారని, ఆ భూమిపై కేసు ఉంటే సుప్రీం కోర్టులో వాదించి తమ అధీనంలోకి తీసుకున్నామని సీఎం రేవంత్ తెలిపారు. దానిని అభివృద్ధి చేస్తామంటే బీఆర్ఎస్ అడ్డుకుంటోందని ఆరోపించారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్నవారు ఆ భూమిని ఎందుకు స్వాధీనం చేసుకోలేదని ప్రశ్నించారు. రూ.వేల కోట్ల భూమిని ప్రభుత్వం వెనక్కి తీసుకుందని, అర్ధరాత్రి అప్పనంగా ఎవరికీ కట్టబెట్టలేదని అన్నారు. అక్కడి భూములను అభివృద్ధి చేయాలనుకుంటే.. యూనివర్సిటీ పిల్లల్ని రెచ్చగొడుతున్నారని, కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. ఆ భూమిలో గుంటనక్కలున్నాయని, వాటికి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. గచ్చిబౌలిలోని భూములకు, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి ఏం సంబంధమని సీఎం ప్రశ్నించారు. ఎక్కడ భూసేకరణ చేయాలన్నా బీఆర్ఎస్ అడ్డుకుంటోందని మండిపడ్డారు. సీఎం అత్తగారి ఊరైన ఆమన్‌గల్‌కు రోడ్లు వేస్తున్నారంటూ హరీశ్‌రావు ఆరోపించారని, కానీ.. వారు 50 ఏళ్ల క్రితమే అక్కడి నుంచి వెళ్లిపోయారని తెలిపారు. ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్‌కు మధ్య 11 చోట్ల రేడియల్ రోడ్లు వేస్తున్నామని, అందులో భాగంగానే ఆమన్‌గల్ వరకు రేడియల్ రోడ్డు వస్తుందని అన్నారు. రోడ్లు, పరిశ్రమలు, ఫ్యూచర్ సిటీ, మూసీ ప్రక్షాళన వద్దా? అని నిలదీశారు. గత ప్రభుత్వాల హయాంలో చేసిన అభివృద్ధిని కొనసాగించే చరిత్ర కాంగ్రెసకు ఉందన్నారు.

# కుప్పకూలిన భవనం

(మొదటి పేజీ తరువాయి)
శిథిలాల తొలగింపు ప్రక్రియను ప్రారంభించారు. పట్టణంలోని ప్రధాన వీధిలో అతి తక్కువ స్థలంలో ఆరు అంతస్తుల భవనం నాసిరకంగా నిర్మించడమే కారణంగా తెలుస్తోంది. నిర్మాణంలో ఉన్న ఈ భవనం ఒక్కసారిగా కుప్పకూలిపోవడంతో శిథిలాల కింద చిక్కుకొని ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. పాత భవనం పునాదలు మీదే ఆరు అంతస్తులు నిర్మించడంతోఈ సంఘటన చోటుచేసుకుందని తెలుస్తోంది. శ్రీపతి నేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో విజయ కనక దుర్గా భవాని ఆలయం, అనుబంధ భవనాన్ని గత నాలుగేళ్లుగా నిర్మిస్తూనే ఉన్నారు. మూడేళ్ల క్రితం ఈ భవన నిర్మాణానికి పంచాయతీ అధికారులు ఆటంకం తెలిపినా భవన యజమాని అధికారులను మేనేజ్ చేసి నిర్మాణం కొనసాగిస్తున్నట్లు తెలిసింది. ప్రత్యక్ష సాక్షుల సమాచారం ప్రకారం%ౌ% భవనం కూలిపోయే సమయంలో ముగ్గురు వ్యక్తులు ఉన్నారని తెలిసింది. వారిలో ఒకరు తాపీ మేస్త్రీ ఉపేందర్ (40) కాగా మరో ఇద్దరు కూలీలు అని తెలుస్తోంది. అయితే, బుధవారం రాత్రి ఎనిమిది గంటల వరకు కూడా ఒక్క మృతదేహం కూడా బయటకు తీయలేదు. శిథిలాలను తొలగిస్తే ఎంతమంది మృతి చెందారనేది తెలిసే అవకాశం ఉంది. కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పి రోహిత్‌రాజు



సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితి శిథిలాలు తొలగించేందుకు చర్యలు చేపడుతున్నారు.

#### గతంలోనూ ఫిర్యాదులు

నాసిరకంగా, పిట్టగోడలతో బహుళ అంతస్తుల భవనం నిర్మిస్తున్నారని గతంలోనే పంచాయతీ అధికారులకు స్థానికులు అనేకసార్లు ఫిర్యాదుచేశారు. ఎన్నోసార్లు ఆందోళనకు కూడా దిగారు. చర్యలు తీసుకుంటామన్న అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం, మామూళ్లకు అలవాటు పడి జరుగుతున్న నిర్మాణాలను పట్టించుకోకపోవడం కారణంగా ఈ ఘటన జరిగినట్లు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏజెన్సీ చట్టాల ప్రకారం బహుళ అంతస్తుల నిర్మాణాలు లేవని తెలిసినా అక్రమార్కులు భద్రాచలంలో యథేచ్ఛగా నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. గ్రౌండ్, ప్లస్ 2 అంతస్తులకు మాత్రమే అనుమతి ఉండగా ఆరు అంతస్తులు ఎలా నిర్మిస్తున్నారని, అధికారులు ఏం చేస్తున్నారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

భద్రాచలంలో ఐటిడిఎ స్థాయి అధికారి, ఆర్‌డిఒ, ఎంఆర్‌ఒ ఉన్నా ఈ అక్రమ కట్టడంపై ఫిర్యాదులు అందినా ఏ ఒక్కరూ చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇంత పెద్ద ఉపద్రవం వచ్చిపడిపట్లే తెలుస్తోంది. భద్రాద్రి రామాలయానికి భక్తులు ఎక్కువగా వస్తున్న దృష్టా ఇక్కడ కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణాలు భారీగా పెరిగాయి. నిర్మాణ పనులు ఎలా ఉన్నా అనుమతులు లేకుండా ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘిస్తూ నిర్మించిన, నిర్మిస్తున్న భవనాలే ఎక్కువ. వివిధ సంఘాల నాయకులు కొందరు స్థానికులతో కలిసి అక్రమ భవనాలపై ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదు. ఇప్పుడు కూలిన భవనంపై కూడా ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడంతో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది.

## లోక్‌సభలో ప్రతిపక్ష గొంతు నొక్కే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)
ఎలాంటి ఆధారాలు లేకుండా స్పీకర్ నా గురించి అసత్యాలు మాట్లాడుతున్నారు. సభను పదేపదే వాయిదా వేస్తున్నారు. ఇదంతా ఎందుకు? నేను మాట్లాడేందుకు లేచి నిలబడడానికి ప్రయత్నించినప్పుడల్లా ఆయన లేచి వెళ్లిపోతున్నారు. సభలో మాట్లాడేందుకు ప్రతిపక్షసభ్యులకు మైక్ ఇవ్వాలి కదా. ఇవ్వడం లేదు. మేం ఏం చెప్పాలో అది చెప్పనివ్వడం లేదు. నేను ఏం చేయలేదు. నిశ్శబ్దంగా కూర్చున్నాను. ఒక్కమాట మాట్లాడలేదు. 7-8 రోజులుగా నాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. ప్రధాని కుంభమేళా గురించి మాట్లాడారు. ఆ సమయంలో నేను నిరుద్యోగం గురించి మోడీని ప్రశ్నించాలని అనుకున్నాను. కానీ స్పీకర్ నాకు ఆ అనుమతి ఇవ్వలేదు. స్పీకర్ విధానం ఏంటో నాకు తెలియదు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం అని రాహుల్ ధ్వజమెత్తారు. లోక్‌సభలో తాను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేస్తున్న స్పీకర్ ఓం బిర్లా తనకు మైక్ ఇవ్వడం లేదని రాహుల్ గాంధీ స్పీకర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు మైక్ ఇవ్వమంటే స్పీకర్ పారిపోతున్నారని అన్నారు. ఇది సభ నడిపే పద్ధతి కాదని, ఎలాంటి ఆధారాలు లేకుండా స్పీకర్ తనపై అసత్యాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 'మేము ఏం చెప్పాలి అని అనుకుంటున్నామో అది చెప్పాలి కదా.. అందుకు మైక్ ఇవ్వాలి. కానీ ఇవ్వడం లేదు. లోక్‌సభలో ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వకుండా కుట్ర జరుగుతోందని.. ప్రధాని కుంభమేళ గురించి మాట్లాడిన రోజు తాను నిరుద్యోగం గురించి మాట్లాడుదాం అనుకుంటే.. అవకాశం ఇవ్వలేదని తెలిపారు. ఈ స్పీకర్ విధానం అర్థం కావడం లేదని.. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ధ్వజమెత్తారు.

## భారీ సంఖ్యలో చెట్ల నరికివేత 'హత్య'తో సమానమే

(మొదటి పేజీ తరువాయి)
పెద్ద సంఖ్యలో చెట్లను నరికివేయడం మనిషిని చంపేయడానికి ఏమాత్రం తీసిపోని నేరమని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఎలాంటి అనుమతులు తీసుకోకుండా తాజ్ ట్రాపెజియం జోన్ లో ఏకంగా 454 చెట్లను నరికివేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై మధురకు చెందిన దాల్మియా ఫార్మ్స్ కంపెనీ యాజమాన్యంపై తీవ్రంగా మండిపడింది. కొట్టేసిన చెట్ల స్థానంలో తిరిగి పచ్చదనం నెలకొల్పాలంటే కనీసం వందేళ్లు పడుతుందని పేర్కొంది. పర్యావరణానికి హాని కలిగించే వారి విషయంలో ఎలాంటి జాలి, దయ చూపాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించింది. చెట్ల నరికివేతకు పాల్పడిన దాల్మియా ఫార్మ్స్ యజమానికి భారీ మొత్తంలో జరిమానా విధించింది.నరికివేసిన 454 చెట్లకు సంబంధించి ఒక్కో చెట్టుకు రూ. లక్ష చొప్పున ఫైన్ విధిస్తూ తీర్పు వెలువరించింది. దీంతోపాటు తాజ్ ట్రాపెజియం జోన్ సమీపంలో మొక్కల పెంపకం చేపట్టాలని నిందితుడిని ఆదేశించింది. ఈ సందర్భంగా 2019లో ఇచ్చిన ఆదేశాలను కోర్టు గుర్తుచేసింది. తాజ్ ట్రాపెజియం జోన్ పరిధిలో అటవీ ప్రాంతం కానిచోట, ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలోని భూముల్లో చెట్ల నరికివేతకు అనుమతి తప్పనిసరి చేస్తూ ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని తన తీర్పులో ఉదహరించింది. ఈ మేరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ నేతృత్వంలోని బెంచ్ ఈ తీర్పు వెలువరించింది.

# భూభారతితో ఎన్నికలకు వెళ్తాం

ఒక్క కలంపోటుతో భూమిపై హక్కులు లేకుండా చేసిన చట్టం ధరణి అని, ఆ చట్టాన్ని బంగాళాఖాతంలో వే స్తామని చెప్పి అలానే చేశామని సభలో స్పష్టం చేశారు. వ చ్చే ఎన్నికల్లో ధరణిని అజెండాగా తీసుకుని ముందుకు వె ళ్తూనే భూభారతి కాన్సెప్ట్‌తో ప్రజల్లోకి వెళ్తామని రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.
బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ధరణి' బాగుం దో..లేదో అన్న విషయంపై ఇప్పటికే ఇటీవల జరిగిన ఎన్నికల్లో పూర్తి స్పష్టత వచ్చిందన్నారు. ధరణిలో జరిగిన అక్రమాలు, అన్యాయాలను పల్లా రాజేశ్వర్ రెడ్డి కప్పిపు చ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పు చేసింది కాబట్టే ప్రజలు ఓడించి ఇంట్లో కూర్చోబెట్టారన్నారు. వీఆర్ఏ, వీఆర్వోలపై గత సర్కార్ ఎలా ప్రేమ చూపించిందో అందరికీ తెలుసని, కొ త్తగా వాళ్ల భవిష్యత్తు, అభ్యున్నతిపై బీఆర్ఎస్ పార్టీ మా ట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. వీఆర్ఏలు కావాలని ప్రజలే అడుగుతున్నారని, ఆ వ్యవస్థను మళ్లీ త్వరలోనే తీసుకురాబోతున్నామని తెలిపారు. ఈ వి షయంలో బిఆర్ఎస్ నేతలు కట్టుకథలు చెబుతున్నారని అ న్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో వీఆర్ఏ, వీఆర్వోలకు ప్రత్యేక గౌరవం ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు.
ధరణి ఓ దుర్మార్గమైన చట్టం : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
సాయుధ పోరాట స్ఫూర్తితోనే కాంగ్రెస్ భూములపై హక్కులు కల్పిస్తూ వస్తోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. దున్నే వాడిదే భూమి కదా..సాయుధ పోరాట నినాదమని విపక్ష సభ్యులను ప్రశ్నించారు. ఒక్క కలం పోటుతో భూమిపై హక్కులు లేకుండా చేసిన దుర్మార్గమైన చట్టమే ధరణి అంటూ మండిపడ్డారు. అందుకే ధరణిని బంగాళాఖాతం లో వేస్తామని చెప్పామని అన్నారు. అనేక చట్టాలు, పోరాటాల ద్వారా వచ్చిన హక్కులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాలరాసిందని కామెంట్ చేశారు. ధరణిని బంగాళాఖాతంలో వేయాలనే ప్రజలు మాకు అధికారాన్ని కట్టబెట్టారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.

## అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలి

### పాస్టర్ ప్రవీణ్ కుమార్ మృతి... చంద్రబాబు కీలక ఆదేశాలు

రాజమండ్రిమార్చి25(జర్నలిస్ట్ వార్త) శివారులో పాస్టర్ ప్రవీణ్ కుమార్ మృతిపై వస్తున్న ఆరోపణలపై ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు. పాస్టర్ మృతిపై అన్ని కోణాల్లో దర్యాప్తు జరపాలని ఆదేశించారు. ఈ ఘటనపై రాష్ట్రం హెూం మంత్రి అనిత తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్ కు ఫోన్ చేసి ఘటనపై ఆరా తీశారు. ఘటన జరిగిన ప్రాంతంలో సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించాలని ఆదేశించారు.రాజానగరం సీఐ వీరయ్యగౌడ్ మాట్లాడుతూ రాజమండ్రి శివారు కొంతమూరు వద్ద రోడ్డు ప్రమాదం జరిగిందని... ఈ ప్రమాదంలో పాస్టర్ ప్రవీణ్ మరణించాడని చెప్పారు. హైదరాబాద్ నుంచి బుల్లెట్ పై బయల్దేరిన ప్రవీణ్... అర్ధరాత్రి సమయంలో ప్రమాదానికి గురయ్యారని తెలిపారు. రహదారి పైనుంచి ప్రమాదవశాత్తు కిందకు జారిపోయారని... వాహనం అతనిపై పడిపోవడంతో ఆయనకు బలమైన గాయాలయ్యాయని, ఈ ప్రమాదంలో ఆయన ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. ఉదయం 9 గంటల వరకు ఆయనను ఎవరూ గమనించలేదని తెలిపారు. మరోవైపు, ప్రవీణ్ కుమార్ మృతిపై అనుమానాలు ఉన్నాయంటూ క్రైస్తవ సంఘాలు రాజమండ్రిలో ఆందోళన చేపట్టాయి. ఈ నేపథ్యంలో చంద్రబాబు విచారణకు ఆదేశించారు.

## బెట్టింగ్ యాప్‌లపై విచారణ కోసం ప్రత్యేక టీం

(మొదటి పేజీ తరువాయి)
కొన్ని రోజులుగా ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోషన్ చేసిన వారిపై కేసులు నమోదు చేసి విచారించామని, దీని వలన సమస్య పరిష్కారం కాదని అన్నారు. ఈ బెట్టింగ్ యాప్‌లను నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటే చాలామందిని విచారణ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.ఇందుకు ప్రభుత్వానికి అన్ని అధికారాలు కావాలని, ఈ బెట్టింగ్ యాప్‌లపై విచారణ జరిపేందుకు ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను నిర్వహిస్తున్న వారికి విధించే శిక్షను పెంచేందుకు వచ్చే సమావేశాల్లో సవరణ బిల్లును సభలో ప్రవేశపెడతామని ముఖ్యమంత్రి అన్నారు.

## యూనిఫాం నాణ్యత తో కుట్టాలి



**సత్తుపల్లి/మార్చి26(జర్నలిస్ట్ వార్త):** విద్యార్థుల కొలతలు బట్టి యూనిఫాం ను నాణ్యత తో స్టిచింగ్ చేయాలని స్వయం సహాయక సంఘాల సభ్యులను సత్తుపల్లి ఎం ఈ ఓ నక్కా రాజేశ్వరరావు ఆదేశించారు. బుధవారం వారు మాట్లాడుతూ ఎం ఆర్ సి కేంద్రంలో మండలం లోని 61 పాఠశాలల్లోనీ 3386 మంది విద్యార్థులకు కేటాయించిన 6,123 మీటర్ల యూనిఫాం క్లాత్ ను ఐ కె పి ఎ పి ఎం సత్యవర్దన్ కి అందజేశామన్నారు. ఒక్కో విద్యార్థి కి ఒక్కో జత చొప్పున మే 20 తారీఖు కల్ల అందజేయాలని సూచించారు.

## ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు సన్నాహాలు



సత్తుపల్లి/మార్చి26(జర్నలిస్టు వార్త): ఖమ్మంజిల్లాలో తొలి ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ కొత్తగా రూ.250 కోట్లతో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. వెంసూరు మండలంలోని కల్లూరుగూడెంలో రూ.250 కోట్లతో ,48 ఎకరాలలో ఫ్యాక్టరీ నిర్మించనుండగా ఈ ఉగాది కి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా శంకుస్థాపన చేసేందుకు సన్నద్ధం అవుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ లు ఉండగా ఇప్పుడు వేంసురు మండలం లో ఒకటి నిర్మిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 1.10లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ పంట సాగవు తుంది.

## గ్రామీణ వైద్యుల సేవా సంఘం అధ్యక్షులు గా మత్తి గోపాల్



కల్లూరు/మార్చి26(జర్నలిస్ట్ వార్త):కొణిజర్ల శ్రీరామ కళ్యాణ మండపంలో బుధవారం రాష్ట్రస్థాయి గ్రామీణ వైద్యుల సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండలం వెన్నవల్లి గ్రామానికి చెందిన మత్తి గోపాల్ రావును గ్రామీణ వైద్యుల సేవా సంఘం మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, సంఘంలో ప్రతి ఒక్కరిని కలుపుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు షేక్ సలీం, జిల్లా అధ్యక్షులు రామారావు, ప్రచార కార్యదర్శి సత్యనారాయణ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఆలయ విగ్రహ ప్రతిష్టకు ఆహ్వానం




పర్వతగిరి/మార్చి26(జర్నలిస్ట్ వార్త): పర్వతగిరి మండలంలోని వడ్లకొండ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతరామచంద్ర స్వామి దేవాలయం ఏప్రిల్ 2 నుండి 4వ తేదీ వరకు వేద బ్రాహ్మణులచే నిర్వహించనున్న విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి పర్వతగిరి సిఐ రాజగోపాల్ ను ఆహ్వానిస్తూ బుధవారం నిర్వాహకులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆహ్వాన పత్రిక అందించిన వారిలో మాజీ ఎంపీటీసీ అత్తి రేవతి కుమార్, కరిమిళ్ల దుర్గారావు, మాజీ ఎంపీపీ వల్లందాసు రంగయ్య, మందపురం ప్రభాకర్, జుట్టుకొండ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల అండతో దొంగ ఓట్లు సృష్టించిన ఆఫీసర్లు



**తల్లాడ/మార్చి26(జర్నలిస్ట్ వార్త):**తల్లాడ మండలం తెలగవరం గ్రామంలో బీఆర్ఎస్ నాయకుల అండదండలతో రెవిన్యూ ఆఫీసర్లు దొంగ ఓట్లు సృష్టించారని యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు వారాల అజయ్ కుమార్ ఆరోపించారు. బుధవారం ఆర్డిఓ, ఎమ్మార్వోలకు కాంగ్రెస్ నాయకులు, తెలగవరం గ్రామస్తులతో తో కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎలక్షన్స్ కి ముందు ఇచ్చినటువంటి ఓట్లు తెలగవరం గ్రామంలో. ఎటువంటి ఆధారాలు లేకుండా. బి ఎల్ ఓ ఆర్ ఐ ఓటు హక్కు పొందెందుకు అనుమతులు ఇచ్చారని ఆరోపించారు.ఈ విషయంపై బి ఎల్ ఓ ను ప్రశ్నించగా, నాకు ఎటువంటి సంబంధం లేదు అప్పటి ఆర్ .ఐ . ఎమ్మార్వో. లే చేశారని, చెప్పినా కూడా అప్పటి ఆఫీసర్లు వినలేదని బి ఎల్ ఓ చెప్పారు. ప్రస్తుతం అధికారులు ఓట్లు వెరిఫికేషన్ చేసినఆధారాలు లేకుండా సృష్టించిన ఓట్లను లిస్ట్ నుండి తొలగించకపోవడం గమనర్హం. ప్రభుత్వం నియమ నిబంధనలను అతిక్రమించి దొంగ ఓట్లు సృష్టించిన వ్యక్తిపై. అధికారులపై. చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలగవరం గ్రామ. కాంగ్రెస్ పార్టీ నాయకులు. ధూమ్ నరసింహారావు. మోతుకూరి శ్రీనివాసరావు. కాళోజి. నరసింహారావు. బ్రహ్మయ్య. బుజ్జి బాబు. మస్తాన్. ప్రకాష్. ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి ఆలయ అభివృద్ధి కొరకు నగదు అందజేత




గణపురం/మార్చి26(జర్నలిస్ట్ వార్త): గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధి కొరకు గణపురం మండల కేంద్రంలోని శ్రీ నారాయణ హై స్కూల్ నిర్వహకులు రామాలయాన్ని మరింత అభివృద్ధి చేయుటకు 11.116 రూపాయలను ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ గారికి బుధవారం అందజేశారు. ఈసందర్భంగా నారాయణ హై స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మా స్కూల్ విద్యార్థులు మంచి మార్కులతో ర్యాంకు సాధించాలని సీతారాముల స్వామివారి ని కోరుకుంటూ ప్రతి సంవత్సరం ఆలయ అభివృద్ధికి మా వంతు సహకారాలు అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ పోలీస్ సింగ్ లో భాగంగా ప్రజలతో మాట్లాడిన గణపురం ఎస్సై రేఖ అశోక్

### యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండదు -ఎస్సై రేఖ అశోక్



**గణపురం/మార్చి26(జర్నలిస్ట్ వార్త):**:యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండదని ఎస్సై రేఖ అశోక్ అన్నారు. బుధవారం ఉదయం గణపురం మండల పరిధిలోని గాంధీనగర్ గ్రామంలో కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా గ్రామస్తులకు అవగాహనా చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా చదువుపై శ్రద్ధ వహించి జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని గ్రామస్తులకు తెలిపారు. గ్రామంలో ఎవరైనా ఇతరులను రెచ్చగొట్టే విధంగా గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా వాట్సాప్ గ్రూప్ లలో ప్రచారం చేసిన ఇతరుల గురించి ప్రత్యక్షంగా, పరోక్షంగా గాని వాట్సాప్ గ్రూపులలో ప్రచారం చేసిన వాట్సఅప్ స్టేటస్ లు పెట్టిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకొంటామని తెలిపారు. వాట్సాప్ గ్రూపులలో శాంతి భద్రతలకు విగాథం కలిగించే ఏ రకమైన సమాచారమును ప్రచారం చేసిన గ్రూపు అడ్మిన్ లదే బాధ్యతఅన్నారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి గ్రామస్తులు అందరూ సహకరించాలని కోరారు. గ్రామస్తులకు ఏ సమస్య వచ్చినా నేరుగా పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలి లేదా డయల్ 100 ద్వారా మీ సమస్యను పోలీసులకు తెలపాలన్నారు. చట్టాన్ని చేతిలోకి తీసుకొని ఎవరైనా ప్రవర్తించినట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తియనుకోనాతమన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన కార్యదర్శి సరిత



పర్వతగిరి/మార్చి26(జర్నలిస్ట్ వార్త): మండలంలోని చింత నెక్కొండ గ్రామపంచాయతీ ఆవరణంలో బుధవారం చలివేంద్రాన్ని పంచాయతీ కార్యదర్శి సరిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్తులకు ప్రస్తుత వేసవిలో దాహార్తిని తీర్చడానికి, వీలుగా చల్లని తాగునీరు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చెవులపల్లి చలపతిరావు, ఓరుగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బస్ స్టేషన్ లో ఉచిత మజ్జిగ పంపిణీ



**కల్లూరు/మార్చి26(జర్నలిస్ట్ వార్త):** సమాజం మానవ సమాజానికి చాలా ఇచ్చిందని, అందుకోసం మనిషి తన సంపాదనలో కొంత మేర సమాజానికి అందించాలని అందుకు డా. బి ఆర్ అంబేద్కర్ పే బ్యాక్ టూ సొసైటీ నినాదం స్ఫూర్తి గా ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం సంతోషంగా ఉందని ప్రియాంక ఫిల్లింగ్ స్టేషన్ (ఐ.వో.సి.యల్ బంక్ ) లక్ష్మా తండా యజమాని యంగల ప్రియాంక అన్నారు.బుధవారం కల్లూరు బస్ స్టేషన్ ప్రాంగణంలో ఆర్టీసి సిబ్బంది ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ పంపిణీ లో బాగంగా ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎక్కడ లేని విధంగా వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రయాణికులకు ప్రతి రోజు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయాలనే ఆలోచనల చేసిన సతుపల్లి డిపో మేనేజర్ రాజ్య లక్ష్మి కి,వారి సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో సిబ్బంది యంగల వేంకటేశ్వర్లు, మాత్తిపోగు. గోపాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మామిడి తోటల రైతులు పండు ఈగ ట్రాప్ లు ఏర్పాటు చేసుకోవాలి

### -ఉద్యనా శాఖ అధికారి జి నగేష్



**కల్లూరు/మార్చి26(జర్నలిస్ట్ వార్త):** మామిడి తోటల రైతులు పండు ఈగ ట్రాప్ లు ఏర్పాటు చేసుకోవాలని ఉద్యనా శాఖ అధికారి జి నగేష్ అన్నారు.బుధవారం మండలంలో చంద్రుపట్ల గ్రామం లో మామిడి తోటల పరిశీలన కార్యక్రమం లో జక్కంపూడి కిషోర్ రైతు మామిడి తోటను ఉద్యనా శాఖ అధికారి జి నగేష్ సందర్శించారు.ఈ సందర్భంగా ఉద్యనా శాఖ అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం మామిడి రైతులు మామిడి కాయల దశలో పాటించవల్సిన జాగర్త లు మామిడి కాయలు కోత దశకు వచ్చినప్పుడు పండు ఈగ కాయలు పైకి చేరతాయి అలా చేరకుండా మిథైల్ యూజీనార్(ఆకర్షణ బుట్టలు) ని తోటల్లో ఏర్పాటు చెయ్యాలిఅని చెప్పారు. నూతనంగా మామిడి తోటలు వేసే రైతులకు హెక్టార్ కి 16000వేల రూపాయలు విడతల వారీ గా ఉద్యాన శాఖ వారు అందిచడం జరుగుతుందన్నారు. కాయల దశ అవగానే కొమ్మలు అల్లు కొనిపోయిన మామిడి తోటలలో పెద్ద పెద్ద కొమ్మలు కత్తిరించి ధరఖాస్తు చేసుకున్న అర్హులైన వారిని గుర్తిచి హెక్టార్ ర్ కి 20 వేల రూపాయలు విడతల వారీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.నిమ్మ జాతి మొక్కలకు పెద్ద కొమ్మలు కత్తిరింపు చేసిన రైతులకు హెక్టార్ కి 20వేల రూపాయిలు విడతల వారీగా రైతుల అకౌంట్ నందు జమ చేయబడుతుందని ఉద్యనా శాఖ అధికారి జి నగేష్ రైతులకు వివరించారు.

## నేడే బస్టాండ్ షాపింగ్ కాంప్లెక్స్ వేలం పాట

రాయపర్తి/మార్చి26(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండల కేంద్రంలోని బస్ స్టాండ్ షాపింగ్ కాంప్లెక్స్ కు నేడు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు బుధవారం పంచాయితీ కార్యదర్శి వల్లే వినోద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ ముల్కనూరి శ్రీనివాస్,మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్ ఆధ్వర్యంలో వేలం పాట జరుగుతుందని ఆసక్తి గల వేలం పాట లో పల్గొనవచ్చని కోరారు.

## బాధిత కుటుంబాలకు నిత్యవసరాలు అందజేత



రాయపర్తి/మార్చి 26(జర్నలిస్ట్ వార్త):మండలంలోని జగన్నాధపల్లి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన మచ్చ సాయిలు, మండల కేంద్రానికి చెందిన కసరబోయిన బొక్కయ్య, గుండెబోయిన ఎల్లయ్య, కసరబోయిన కొమురయ్య ఇటీవల అనారోగ్యం తో మరణించగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలను బుధవారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగారెడ్డి పరామర్శించి నిత్యావసరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మాజీ ఎంపీటీసీ ఐత రాంచందర్, బద్దం వేణుగోపాల్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, గబ్బేట యాకయ్య, ఎల్లస్వామి, ఎనగందుల యాదగిరి, ఎండీ అక్బర్, ఉబ్బని సింహాద్రి, చందు సతీష్, ఎండీ యూసఫ్, బండి లింగన్న, మైస వెంకటేశం, బండారి అశోక్, చందు లక్ష్మణ్,ఆనంతుల కృష్ణ రెడ్డి,సంకినేని ఎల్లస్వామి, యూత్ అధ్యక్షులు డికొండ సంతోష్, గబ్బేట ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ జీవితాలలో వెలుగులు నింపాలి



రాయపర్తి/మార్చి 26(జర్నలిస్ట్ వార్త):రంజాన్ పండుగ ముస్లింల జీవితాలలో వెలుగులు నింపాలని టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి బుధవారం మండలంలోని కొండూర్ గ్రామంలో మజీద్ ఏ మున్నిసా లో కాంగ్రెస్ మండల నాయకులు పూస సతీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు ఇస్తార్ విందులో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతస్థమరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని అన్నారు. ఉపవాస దీక్షలు చేపడుతున్న ముస్లిం సోదరులందరికి శుభాకాంక్షలు తెలిపారు.ముస్లింలు రంజాన్ వేడుకలను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్,పాలకుర్తి సోమనాథ్ ఆలయం డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి,మందాపురి మహేందర్,మాంధాటి సుదర్శన్ రేడ్డి, భూక్యా సమ్మయ్య,చిర్ర మల్లయ్య,దేదావత్ రామ, గ్రామ పార్టీ అధ్యక్షులు గిరిగాని రాజు, కేశవరెడ్డి, ఎల్లగౌడ్,గిరిగాని వేణు, పట్నం సురేష్,నాగపూరి విజయ్ కుమార్,చిరంజీవి,గుండెభోయినా ఎల్లాయ్య,వెంకన్న చిట్యాల, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా ప్రెస్ క్లబ్ నిర్వహణ

**జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ కు టీడబ్ల్యూజేఎఫ్ వినతి -చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన కలెక్టర్**



**ఖమ్మం/మార్చి26(జర్నలిస్ట్ వార్త):** నిబంధనలకు విరుద్ధంగా ఖమ్మం జిల్లా కేంద్రం ప్రెస్ క్లబ్ నిర్వహణ కొనసాగుతోందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ కు వినతిపత్రం సమర్పించింది. ఐడీవోసీలో కలెక్టర్ ను బుధవారం కలిసి టీడబ్ల్యూజేఎఫ్ నేతలు వినతిపత్రం సమర్పించారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ప్రెస్ క్లబ్ నిర్వహణలో చోటు చేసుకుంటున్న లోపాలను సరి చేసేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఖమ్మం జిల్లా కేంద్రం ప్రెస్ క్లబ్ నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైందని వినతిపత్రంలో పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రెస్ క్లబ్ ను నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఎలాంటి లెక్కాపత్రం లేకుండా, ఆడిటింగ్ లు జరపకుండా దీనిని అడ్డగోలు వేదికగా మార్చారని ఫిర్యాదు చేశారు. ప్రెస్ క్లబ్ లో జవాబుదారీతనం లోపించిందన్నారు. ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ రుసుం వసూళ్లలో అనేక లోటుపాట్లు ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు., ఆడిటింగ్ చేయించి ప్రభుత్వ అధికారి ద్వారా పర్యవేక్షణ చేయించాలని కోరారు. ప్రెస్ క్లబ్ సభ్యత్వాలు ఇచ్చి ప్రభుత్వ అధికారి ద్వారా ఎన్నిక నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అప్పటి వరకూ అడ్ హక్ కమిటీని ఏర్పాటు చేసి ఇకనైనా ప్రెస్ క్లబ్ నిర్వహణ సవ్యంగా సాగేలా చూడాలని కోరారు. ప్రెస్ క్లబ్ ఆడిటింగ్ లోపాల పైనా ప్రభుత్వ



అధికారి ద్వారా విచారణ చేయించాలని విన్నవించడంతో ఈ మేరకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. వినతిపత్రం సమర్పించిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, ఆవుల శ్రీనివాస్, వేగినాటి మాధవరావు, మానుకొండ రవికిరణ్, షేక్ జానీపాష, సుభాన్, మేగా దేవేందర్, అర్షద్, యాకుబ్ పాష తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు సమర్థంగా, రిసమన్వయంతో పని పనిచేయాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**





**గణపురం/మార్చి26(జర్నలిస్ట్ వార్త):** ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు సమర్థంగా, సమన్వయంతో పని పనిచేయాలి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం గణపురం తహసీల్దార్ కార్యాలయంలో నూతన రేషన్ కార్డులు విచారణ, త్రాగు, సాగు నీరు, ఎల్ఆర్ఎస్ తదితర అంశాలపై రెవెన్యూ, పంచాయతి రాజ్, ఇరిగేషన్, వ్యవసాయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. సంబంధిత శాఖల అధికారులు తమ తమ విభాగాలకు సంబంధించిన ప్రస్తుత పరిస్థితిని వివరించారు. ప్రజలకు అందుతున్న సేవలను మరింత మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ముఖ్యంగా తాగు, సాగునీటి సమస్యల పరిష్కారం, ఉపాధి హామీ పనుల పురోగతి, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ వేగవంతంపై అధికారులు దృష్టి సారించాని తెలిపారు. పంట పొలాలు ఎండిపోకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రతి వారం సాగు నీటిపై మండల స్థాయిలో యాసంగి పంటకు నీటి నిర్వహణపై సమీక్షించ నిర్వహించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. యాసంగి పంటకు నీటినిర్వహణపై ప్రతి మండలంలో రెవెన్యూ, వ్యవసాయ, నీటిపారుదల శాఖ అధికారులు సాగునీటి పంటకు నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాగునీరు సమస్య ఎక్కడ వచ్చే అవకాశం ఉంటుందో నీటి పరిష్కారానికి రైతులను భాగస్వామ్యం చేసుకుంటూ అవసరమైన చర్యలను అధికారులు సమన్వయంతో
తీసుకోవాలని అన్నారు. రైతులకు నీటి షెడ్యూల్ పై సమాచారం అందించాలని అన్నారు. పంటల సంరక్షణ కు అధికారులు కృషి చేయాలని అన్నారు. సాగునీరు విషయమై వచ్చే అంశాలపై దృష్టి పెట్టాలని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలంలో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, నీరు అందేలా చూడాలని అన్నారు. నీటి కాల్వల వద్ద నీటిని బ్లాక్ చేయకుండా చూడాలని, ఎక్కడైనా గేట్ బ్లాక్ చేస్తే వెంటనే అధికారులను సమన్వయం చేసుకొని చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతన రేషన్ కార్డులు ధరఖాస్తులు క్షేత్రస్థాయిలో పర్యటించి అర్హులను గుర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, పంచాయతి, వ్యవసాయ, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఒకే దేశం ఒకే ఎన్నిక వర్క్ షాప్ సమావేశం





**గణపురం/మార్చి26(జర్నలిస్ట్ వార్త):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గనపూర్ మండల కేంద్రంలో స్థానిక ఫంక్షన్ హాల్లో ఒకే దేశం ఒకే ఎన్నిక వర్క్ షాప్ సమావేశం మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు అధ్యక్షతన ఒకే దేశం ఒకే ఎన్నిక వర్క్ షాప్ కార్యక్రమం కన్వినర్ బనగాని రాజశేఖర్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలను చూశి వివిధ గ్రామాల నుండి యువకులు భారతీయ జనతా పార్టీలో జాయిన్ కావడం జరిగిందన్నారు.వీరిని పార్టీ కండువా కప్పి ఆహ్వానించడం జరిగిందన్నారు. పార్టీ లో చేరికైనా వారు రజనీకాంత్ నవీన్ వెంకటేష్ కుమార్ తదితరులు ఉన్నారని తెలిపారు. ఒకే దేశం ఒకే ఎన్నిక కార్యక్రమం భారతదేశంలో ఒకేసారి ఎన్నికలు నిర్వహించుటకు ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఒకే దేశం ఒకే ఎన్నిక అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని దీని ద్వారా ఒకే సారి ఎన్నికలు జరిగితే ఆదేశం ఆర్థికంగా అభివృద్ధి పరంగా ప్రజాధనం వృధా జరగదని పరిపాలన సైతం వేగంగా జరుగుతుందన్నారు. ప్రభుత్వ అధికారులు సైతం ప్రజలకు అందుబాటులో ఉంటారని, ప్రజలు సైతం ఇలాంటి డబ్బు ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకుంటారని తెలిపారు. సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఉంటుందని వివరించారు. మనమందరం ఒకే దేశం ఒకే ఎన్నికను స్వాగతించి జిల్లా మండల స్థాయిలో బూతు స్థాయిలో విస్తృత ప్రచారం చెయ్యన్నారు. పార్టీలకు అతీతంగా యువకులను మేధావులను బాగాసామ్యం చేసుకొని వారి సహకారంతో ప్రజలను చైతన్యం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జాన్నె మొగిలి దుప్పటి భద్రయ్య బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిబ్ నాయకులుసోమా దామోదర్, మంద మహేష్ పున్నం చందర్, మిట్ట కుమార్,రాజశేఖర్, నరేందర్, సాయి పటేల్, ప్రవీణ్,హరిలాల్, రాజన్న, మల్లన్న, సంపత్, రామదాసు, రాకేష్ రెడ్డి,నరేష్, సమ్మయ్య,సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్‌జోసెఫ్ హాస్టల్‌లో పాడైపోయిన భోజనం

**-ప్రశ్నించిన విద్యార్థిని**
**హాస్టల్ కు వచ్చిన తల్లితండ్రులు**
**రెండు గంటలు ఎర్రని ఎండలో నిలవబెట్టిన హాస్టల్ వార్డెన్**
**కలెక్టర్ చొరవ తీసుకోవాలని తల్లిదండ్రులు వేడుకోలు**





ఖమ్మం/మార్చి26(జర్నలిస్ట్ వార్త): సెయింట్ జోసెఫ్ హాస్టల్ పాడయిపోయిన భోజనం పెట్టడంతో ఓ విద్యార్థిని ప్రశ్నించినందుకు హాస్టల్ కు వచ్చిన తల్లితండ్రులను రెండు గంటలపాటూ ఎర్రని ఎండలో వారి తల్లిదండ్రులను హాస్టల్ వార్డెన్ లవబెట్టిన సంఘటన ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. ఖమ్మం ప్రకాష్ నగర్ గుట్టల బజార్ లో
సెయింట్ జోసెఫ్ హై స్కూల్ హాస్టల్ లో గత గురువారం మధ్యాహ్నం భోజనానికి బుధవారం రాత్రి జరిగిన ఎవరిదో ఫంక్షన్ లో తెచ్చిన భోజనం పెట్టబోగా ఆ భోజనం పాడైపోయిందని 7వ తరగతి చదువుతున్న సీ. హెచ్. సోఫియా విద్యార్థిని దానిని ప్రశ్నించింది, అందుకుగాను ఆ విద్యార్థినిని హాస్టల్ వార్డెన్ రోజా, బోర్డింగ్ సిస్టర్ నువ్వు ఇలా చేస్తే మా హాస్టల్ లో ఉండవద్దు అని ఇబ్బంది పెట్టారు, ఆ విషయం ఆ విద్యార్థిని తన తల్లిదండ్రులకు ఫోన్ చేసి చెప్పింది విషయం తెలుసుకుందామని వెళ్లిన తల్లిదండ్రులను , హాస్టల్ వార్డెన్ రోజా, సిస్టర్ లోనికి అనుమతించకుండా వారిని మధ్యాహ్నం 12:45 నుంచి 2:30 వరకు ఎర్రని ఎండలో నిలబెట్టారు, సంవత్సరానికి హాస్టల్ ఫీజు 30000 కట్టుకుంటూ తమ పిల్లలకు పాడైపోయిన భోజనం పెట్టడమే కాకుండా తమను అవమానకర రీతిలో రెండు గంటలు ఎర్రని ఎండలో నిలవబెట్టారని ఆ తండ్రి రామకృష్ణ వాపోతున్నారు ఈ హాస్టల్ పై తగు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారిని, జిల్లా కలెక్టర్ ను వేడుకొంటున్నారు.

# పరీక్షలు ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**గణపురం/మార్చి26(జర్నలిస్ట్ వార్త):**
పరీక్షలు ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం గణపురం మండలం చెల్పూర్ జడ్పీఎస్ఎస్, అలాగే మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి రీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా కలెక్టర్ అన్ని గదులను పరిశీలించారు. విద్యుత్, తాగునీరు, వైద్య తదితర మౌలిక వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు. పరీక్షల నిర్వహణ పైన చీఫ్ సూపరింటెడెంట్లకు పలు సూచనలు చేశారు. పరీక్షలకు ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారనే వివరాలు, పరీక్షా కేంద్రాలోని ఏర్పాట్లును కలెక్టర్ పరిశీలించారు. పరీక్షల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించిన రికార్డులను, ప్రశ్న పత్రాలు, పరీక్షల అనంతరం జవాబు పత్రాల తరలింపుకు సంబంధించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 21వ తేదీ నుండి ప్రారంభమైన 10వ తరగతి పరిక్షలు ఏప్రిల్ 4వ తేదీ వరకు జరుగనున్నాయని తెలిపారు. ఇప్పటి వరకు జరిగిన అన్ని పరీక్షలు చాలా ప్రశాంతంగా జరిగాయని, తదుపరి జరుగనున్న పరీక్షలు కూడా ఇదే స్ఫూర్తితో పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. పరీక్షలు జరుగుతున్న తీరు పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సెల్ ఫోన్స్, వాచీలు, ఎలక్ట్రానిక్. పరికరాలు పరీక్ష కేంద్రాల్లోకి తీసుకురాకుండా నిశితంగా పరిశీలించాలని అన్నారు. మాస్ కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, కాపీయింగ్ కు పాల్పడితే మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షలు ముగిసేంత వరకు కూడా ఎంతో అప్రమత్తతతో పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రశ్నపత్రాలను తప్పనిసరిగా తగిన పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య క్లోస్డ్ వాహనంలో తరలించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, చీఫ్ సూపరింటెండెట్స్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన రాజీవ్ యువ వికాసం స్కీం తేదీని పొడిగించాలి

**-రేషన్ కార్డుతో సంబంధం లేకుండా దరఖాస్తులు తీసుకోవాలి.**

**-ఎం సి పి ఐ (యూ)నాయకులు గుగులోతు అరుణ్ నాయక్**




**రాయపర్తి/మార్చి 26(జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం స్కీం గడువు తేదీ నీ పోడగించాలని, రేషన్ కార్డుతో సంబంధం లేకుండా దరఖాస్తులను స్వీకరించాలని ఎంసిపిఐ(యూ) జిల్లా కమిటీ సభ్యులు గుగులోత్ అరుణ్ నాయక్ అన్నారు. బుధవారం మండల సన్నూరు గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం తేదీని పొడిగించాలని,తహసిల్దార్ ఆఫీసులలో క్యాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్లు సైట్ ప్రాబ్లమ్ వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారనీ అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకాన్ని రేషన్ కార్డుతో సంబంధం లేకుండా పథకానికి అర్హులు అయ్యే విధంగా ప్రభుత్వం చూడగలరని ఇదే అదునుగా తీసుకొని కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజల దగ్గర డబ్బులు లాగాలనే ప్రయత్నాలు చేస్తా ఉన్నారు ప్రజలు మోసపోకుండా ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. రెవెన్యూ ఆఫీసులలో క్యాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్లు కూడా వేగవంతం చేయాలని అన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వి రెడ్డి స్పందించి ప్రభుత్వానికి తెలియజేయాలని కోరారు. కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ స్కీం కాంగ్రెస్ పార్టీ వాళ్ళకే ఇస్తామని చెప్పి యువతను తమ పార్టీలో చేర్చుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. పథకాల పేరుతో రాజకీయాలు చేయవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాగిత వెంకన్న, బుర్కా యాకయ్య, చిన్నపాక సాయిలు, లక్పతి, కోటి నాయక్, గుగులోతు రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఐదు నవోదయ సీట్లు సాధించిన బాలాజీ టెక్నో స్కూల్ విద్యార్థులు



నర్సంపేట/మార్చి26(జర్నలిస్ట్ వార్త):ఐదు నవోదయ సీట్లు సాధించిన బాలాజీ టెక్నో స్కూల్ విద్యార్థులను బాలాజీ విద్యాసంస్థల అధినేత డాక్టర్ అండ్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి అభినందించారు. బుధవారం లక్నేపల్లి శివారులోని బాలాజీ టెక్నో స్కూల్లో నవోదయ లో సీట్లు సాధించిన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ నవోదయలో సీట్లు సాధించిన ఐదుగురు విద్యార్థులు వి.నిఖిత, ఇ. వర్షిత్, ఎ. సంజిత్, ఎ.రేవంత్, కె. దీక్షిత్ లను వారు అభినందించారు. వీరి విజయానికి తోడ్పడిన , ఉపాధ్యాయులను, విద్యార్థుల తల్లిదండ్రులను ఈ సందర్భంగా వారు ప్రశంసించారు. మారుమూల పల్లెటూరు నుంచి వచ్చే పిల్లలు మ పాఠశాలలో చదివి మ ఉపాధ్యాయులు ఇచ్చే కోచింగ్ ద్వారా ప్రతి సంవత్సరం నవోదయలో సీట్లు సాధిస్తున్నారని, అందుకు తమకు ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ చిన్నతనం నుండి ఇష్టంతో కష్టపడి పని చేయడం అలవాటు చేసుకుని, ఒక క్రమ పద్ధతిలో చదువుకుంటే ఏదైనా సాధించవచ్చునని అన్నారు. ఈ చిన్నారులను ప్రేరణగా తీసుకొని ప్రతి విద్యార్థినీ విద్యార్థులు చక్కగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటున్నానని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, నవోదయ సీట్లు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

# ప్రైవేట్ కళాశాల యాజమాన్యం ఆర్డీవో కి వినతి పత్రం



**నర్సంపేట/మార్చి26(జర్నలిస్ట్ వార్త):**
నర్సంపేట పట్టణం లో ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు ఆర్ డి ఓ కి బుధవారం వినతి పత్రం సమర్పించారు ఉపకారవేతనాలు మార్చ్ లోపు రాకపోతే రాబోవు సెమిస్టర్ 2.4.6 పరీక్షలు బహిష్కరిస్తున్నట్టమన్నారు. తక్షణమే బకాయిలు విడుదల చేయగలరని వారి ద్వారా గవర్నమెంట్ కు విజ్ఞప్తి చేశారు.

# ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటించాలి

## - ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండేలా ప్రయత్నించాలి



**వర్ధన్నపేట/మార్చి26(జర్నలిస్ట్ వార్త):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె దవఖానాలు ప్రజల ఆరోగ్య అవసరాల కోసమే నిర్మించారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు అన్నారు. బుధవారం వరంగల్ వర్ధన్నపేట -1 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో పర్యటించి, ప్రజలకు అందించవలసిన సేవలు, సమయపాలనపై వైద్య సిబ్బందికి వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని ఆదేశించారు. మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ పరీక్షలు చేసి తగు చికిత్సలు అందించాలని సూచించారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో సిబ్బంది సమయపాలన పాటించి, ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని ఆదేశించారు. వైద్యాధికారులు, సిబ్బంది, ప్రజలకు అందించవలసిన సేవల పట్ల సూచనలు చేశారు. ఆదేశాలను అతిక్రమిస్తూ ఎవరైనా సరే సమయపాలన పాటించకపోతే ఉద్యోగులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎండా కాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలు నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, అంటు వ్యాధులపై ప్రజలలో అవగాహన కల్పించాలని తెలిపారు. ఎలాంటి వ్యాధులకు గురైనా వెంటనే వారికి తగిన చికిత్సలు అందించాలన్నారు. ఎండాకాలంలో ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు కార్నర్ పెట్టాలని తెలిపారు. గడువు దాటి పోయిన మందులు ఏమైనా ఉంటే వెంటనే వాటిని తొలగించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పల్లె దావఖాన డాక్టర్ మౌనిక, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఎల్డి కంప్యూటర్ నాగరాజు, స్వర్ణకుమారి ఆరోగ్య పర్య వేక్షకురాలు, మంజుల ఆరోగ్య కార్యకర్త, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు హాజరైన నాయకులు



పర్వతగిరి/మార్చి26(జర్నలిస్ట్ వార్త): హసన్ పర్తి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బండి రజినీ కుమార్ తల్లి బండి సారమ్మ మృతి చెందారు. బుధవారం స్థానిక నేతలు బైరాన్ పల్లిలోని వారి నివాసానికి వెళ్లి సారమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం నిర్వహించిన అంత్యక్రియల్లో వారు పాల్గొన్నారు. పరామర్శించిన వారిలో మాజీ ఏనుమాముల మార్కెట్ వైస్ చైర్మన్ ఏడుదొడ్ల జితేందర్ రెడ్డి, మాజీ ఏఎంసి డైరెక్టర్ బోయినపేల్లి యుగంధర్ రావు, మాజీ ఏఎంసి డైరెక్టర్ గనిపాక విజయ్ కుమార్, మాజీ రైతు బంధు మండల కోఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయానికి లక్ష రూపాయలు విరాళం

## - అందజేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**పర్వతగిరి/మార్చి26(జర్నలిస్ట్ వార్త):** పర్వతగిరిమండలం వడ్లకొండ గ్రామ శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం కొరకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్. నాగరాజు 1,01,116 రూపాయలు విరాళంగా అందించారు. బుధవారం సందర్భంగా విరాళాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు ప్రాంగణంలో దేవాలయం నిర్మాణం కమిటీ సభ్యులకు వడ్లకొండ మాజీ సర్పంచ్ ఆమడగాని రాజు యాదవ్, మాజీ ఎంపీటీసీ అత్తి రేవతి కుమార్ ఆధ్వర్యంలో దేవస్థానం నిర్మాణం కమిటీ సభ్యులకు అందచేశారు. వారిని వారి కుటుంబ సభ్యులను ఆ భగవంతుడు ఎల్లవేళలా చల్లగా చూడాలని నిర్మాణం కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో నిర్మాణం కమిటీ సభ్యులు బోయినపల్లి స్వామిరావు, కరిమిళ్ల దేవేందర్ రావు, చందసాని సమ్మయ్య, జుట్టుకొండ రమేష్, జుట్టుకొండ రాజు, తక్కళ్లపెల్లి సంపత్ రావు, వల్లందాసు రంగయ్య మాజీ ఎంపీపీ,కరిమిళ్ల దుర్గారావు, దాడి లింగయ్య, బైరి ఎల్లయ్య, దాడి సదానందం, కోదాటి కుమార్ రావు, జుట్టుకొండ నాగయ్య, కట్ట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టాభి సీతారామచంద్ర స్వామి ఆలయ అభివృద్ధికి నగదు అందజేత



**గణపురం/మార్చి26(జర్నలిస్ట్ వార్త):** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధికి గణపురం మండల కేంద్రంలోని నారాయణ హై స్కూల్ నిర్వహకులు 11,116 రూపాయలను ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ కి అందజేశారు. నారాయణ హై స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు మంచి మార్కులతో ర్యాంకు సాధించాలని, సీతారాముల స్వామివారిని కోరుకుంటూ ప్రతి సంవత్సరం ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారాలు అందిస్తామని తెలిపారు. విరాళం తీసుకున్న వారిలో ఆలయ అర్చకులు ముసునూరి నరేష్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బంగారు ఆభర్ణాల దొంగ అరెస్ట్

## -మీడియా సమావేశంలో వివరాలు తెలిపిన ఏసిపి రఘు.





**కల్లూరు/మార్చి26(జర్నలిస్ట్ వార్త):** గత కొద్ది రోజుల క్రితం మండల పరిధిలోని కొర్లగూడెం, కప్పల బంధం రోడ్డు నందు గుర్తు తెలియని వ్యక్తులు గొలుసులు దొంగిలించడం జరిగింది.బాధితుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసి గొలుసు దొంగతనం చేసిన వ్యక్తులను పట్టుకోవడం జరిగిందని ఏసిపి రఘు.అన్నారు . బుధవారం కల్లూరు పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఏసీపి రఘు కేసుకు సంబంధించిన వివరాలను తెలిపారు. ఏలూరు జిల్లా చింతలపూడి మండలం నామవరం గ్రామానికి చెందిన మూడ్ రమేష్, మూడ్ గణేష్, వెంకటాద్రిగూడెంకి చెందిన కిరణ్ అనే ముగ్గురు స్నేహితులు చెడు వ్యసనాలకు బానిసై దొంగతనాలు చేసి సులబముగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో 2024 జులై మూడో తేదీన రాత్రి సుమారు 09:30 గంటల సమయంలో కల్లూరు వచ్చి కప్పల బంధం రోడ్డు నందు విశ్రాంత ఉపాధ్యాయుడు కోటికన్యాదానం నరసింహచార్యులు (80) బ్రాహ్మణ కులానికి చెందిన వ్యక్తి ఇంటికి జాతకం పేరుతో రాత్రి సమయంలో వెళ్లగా కండ్లు సరిగా కనపడవు పగటిపూట రమ్మనడంతో దొంగతనం చేయటం కుదరక మళ్ళీ 06.06.2024 న రాత్రి పది గంటల సమయంలో మూడ్ రమేష్, మూడ్ గణేష్ లు సదరు వృద్ధుని వద్దకి బండి పై వచ్చి రమేష్ బండిమీద ఉండగా గణేష్ వారిని పిలిచి మరలా జాతకం చెప్పమని కోరారని,సదరు వ్యక్తి రాత్రి సమయంలో జాతకం చెప్పలేనని చెప్పాను కదా అని అనగా, గణేశ్ పగలు వ్యవసాయ పనుల వల్ల రాలేకపోతున్నామని చెప్పి, జాతకం కోసం మరలా రేపు ఉదయం వస్తానులే అని దాహం వేస్తుంది మంచినీళ్లు కావాలని గణేష్ అడిగారని, నరసింహచార్యులు గ్లాసులో మంచినీళ్లు ఇచ్చే సమయంలో అతని మెడలోని సుమారు 25 గ్రాముల బంగారపు చైన్ లాక్కొని వెళ్లారు.ఈ ఇద్దరు వ్యక్తులు సెప్టెంబర్ 17న మధ్యాహ్నం సుమారు మూడు గంటల సమయంలో బండి మీద వెళ్తూ కిష్టారం వై జంక్షన్ వద్ద టీవీఎస్ జూపిటర్ మోపెడ్ పై వెళుతున్న భార్యాభర్తలుని అనుసరించి వెనక కూర్చున్న మహిళ మెడలోని25 గ్రాముల 75వేల విలువైన బంగారు పుస్తెలతాడుని దొంగిలించారు.2024 నవంబర్ 25 తెల్లవారుజాము ఉదయం 4 గంటల సమయంలో సత్తుపల్లి మండలం యాతాలకుంట గ్రామంలో వరండాలో నిద్రిస్తున్న మహిళ మెడలోనుంచి సుమారు ఐదు గ్రాములు బరువు గల 15 వేల విలువైన ఒక బంగారు బిళ్ళల గోలుసుని దొంగిలించినారు. 2025 మార్చి 17న మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో కల్లూరు మండలం కొర్లగూడెం గ్రామంలో ఒక మహిళ ఇంటిదగ్గరలో రోడ్డుపై పశువుల పేడ తీస్తుండగా సదరు రమేష్ మరియు గణేష్ లు ఇద్దరు బండిమీద వచ్చి ఆమె మెడలోని 20 గ్రాముల బరువైన 65 వేల రూపాయలు బంగారు నానత్రాడు ని లాక్కొని పారిపోయినారు. రమేష్ కి కల్లూరు మండలంలో చేసిన రెండు దొంగతనలకి సంబందించిన బంగారంను అమ్ముకుని సొమ్ము చేసుకొనుటకు, తదుపరి దొంగతనాలు చేయుటకు రెక్కి నిర్వహించడానికి నమ్మదగిన సమాచారం మేరకు కప్పలబందం రోడ్డు వద్ద ఉదయం 11:30 గంటల సమయంలో కల్లూరు పోలీస్ వారు అనుమానస్పదంగా తిరుగుచున్న సదరు వ్యక్తిని గుర్తించి, విచారించగా అతను గణేశ్ తో కలిసి చేసిన దొంగతనాలను ఒప్పుకున్నారు. సదరు రమేష్ వద్ద నుంచి కప్పలబంధం రోడ్డు లో వృద్ధ బ్రాహ్మణ వ్యక్తి వద్ద నుంచి దొంగిలించిన సుమారు 25 గ్రాములు బంగారు చైన్, కొర్లగూడెం గ్రామంలో మహిళా వద్ద నుంచి దొంగిలించిన సుమారు 20 గ్రాముల బంగారు నానత్రాడుని స్వాదిన పర్చుకున్నారు.గతంలో సత్తుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన 2 కేసులలో దొంగలించిన బంగారు గొలుసులను అమ్ముకోగా, రమేష్ వాటాగా వచ్చిన డబ్బుల్లో ఖర్చుపెట్టుకోగా మిగిలిన డబ్బులు సుమారు 30 వేల రూపాయలను సదరు మూడ్ రమేష్ వద్ద నుంచి స్వాధీన పరుచుకొని అరెస్ట్ చేసినారు.ముద్దాయి గణేష్ కోసం కల్లూరు పోలీస్ వారు గాలింపు చర్యలు చేపట్టినారు. అరెస్ట్ చేసిన రమేష్ ను సత్తుపల్లి కోర్టు నందు హాజరు పరుచబడును. సి సి ఎస్ ఖమ్మం వారి సహకారంతో గొలుసు దొంగలని పట్టుకొనుటలో చాకచక్యంగా వ్యవహరించిన సత్తుపల్లి రూరల్ సి ఐ ముత్తిలింగయ్య, ఎస్ ఐ హరితని కల్లూరు పోలీస్ సిబ్బందిని ఏసీపి రఘు కల్లూరు అబినందించారు.

# మాజీ జెడ్పీటీసీ కట్టా అజయ్ కుమార్ ని పరామర్శించిన బి అర్ ఎస్ మండల నాయకులు

## -హైదరాబాద్ హాస్పిటల్లో పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర







కల్లూరు/మార్చి26(జర్నలిస్ట్ వార్త):?
కల్లూరు మండలం మాజీ జెడ్పిటిసి బిఆర్ఎస్ ప్రముఖ నాయకులు కట్టా అజయ్ కుమార్ కి ఇటీవల హైదరాబాద్ హాస్పిటల్లో కిడ్నీ సంబంధిత శాస్త్ర చికిత్స జరుగగా మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య హైదరాబాద్ హాస్పిటల్లో పరామర్శించారు. బుధవారం అజయ్ కుమార్ కల్లూరు మండలం లోని వారి స్వగృహం పోచవరం గ్రామానికి రాగ, విషయం తెలుసుకున్న మండల పరిధి వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు , ముఖ్య నాయకులు వారి నివాస గృహానికి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు., త్వరగా కోలుకోవాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ లు నర్వనేని అంజయ్య , చావా వేంకటేశ్వర రావు, మాజీ సొసైటీ చైర్మన్ పెద్దబోయిన మల్లేశ్వరరావు, సీనియర్ నాయకులు దేవరపల్లి భాస్కర్ రావు, మాజీ జెడ్పిటిసి మేకల కృష్ణ, మాజీ సర్పంచ్ లు , మాజీ ప్రజా ప్రతినిధులు రావి సూర్యనారాయణ , గంగవరపు వెంకటేశ్వరరావు, సింగిసాల ప్రసాద్ , సరాబు వేంకటేశ్వరరావు, పుసునూరి శ్రీనివాసరావు, కొరకొప్పు ప్రసాద్, కుక్కా అంజారావు, కళ్యాణపు కొండలరావు, చింతలపూడి బారిష్టర్, ఏ ఎం సి మాజీ డైరెక్టర్ కట్టా అర్లప్ప, బీ. వీ. పెద్దబోయిన నారాయణ రావు, చల్లగుళ్ళ వేంకటేశ్వర రావు, తాళ్లూరి అచ్చయ్య, వాసిని నారాయణ రావు, రాఘవరావు, గోపాల్ , నల్లగట్ల పంతులు, జి. వీ. భాణోత్ రాందాస్ నాయక్, నల్లగట్ల ప్రకాశం, భాణోత్ నేపాల్ , మరియు పలు గ్రామాల ముఖ్య నాయకులు , కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్ల పుట్టడం అదృష్టం

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## -మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్





**తల్లాడ/మార్చి26(జర్నలిస్ట్ వార్త):**
ఆడపిల్ల పుట్టడం అదృష్టమని, ఇంటిలో ఆడపిల్ల పుడితే స్వీట్ బాక్స్ అందించి శుభాకాంక్షలు తెలిపే విధంగా ఖమ్మం జిల్లాలో మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని నేడు ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం తల్లాడ మండలం రామచంద్రపురం గ్రామంలో మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లాంఛనంగా ప్రారంభించారు.

రామచంద్రాపురం గ్రామంలోని బానోతు కృష్ణవేణి-భరత్ నాయక్ దంపతులకు 2025 మార్చి 1న ఆడపిల్ల జన్మించిందని, ఈ సందర్భంగా ఈ కుటుంబానికి జిల్లా కలెక్టర్ స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శాలువాతో సన్మానించారు.

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ భగవంతుడు అవకాశం ఇస్తేతనకు ఆడపిల్ల పుట్టాలని కోరుకుంటానని, ఆడపిల్లలు చూపించే ప్రేమ మగ పిల్లలు చూపరని కలెక్టర్ తెలిపారు. చదువులలో అబ్బాయిల కంటే అమ్మాయిలు చాలా బాగా రాణిస్తున్నారని, ప్రతి తరగతిలో మొదటి మూడు స్థానాలలో అమ్మాయిలే ఉంటున్నారని కలెక్టర్ తెలిపారు. మన ఇంట్లో పుట్టిన ఆడపిల్లలకు మగ పిల్లలతో సమానంగా విద్య, వ్యాపార, ఆస్తి, అవకాశాలలో భాగం కల్పించాలని అన్నారు. అబ్బాయిలతో సమానంగా ఆడపిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, మంచి విద్య, ఇతర ప్రాంతాలకు వెళ్లి ఏదైనా సాధించేందుకు అవకాశం, ప్రోత్సాహకాలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు.

అమ్మాయి ఆశించిన మేరకు చదువుకున్న తర్వాత ఉద్యోగం లేదా వ్యాపారంలో స్థిరపడి సొంత ఆదాయ వనరులు సంపాదించుకున్న తర్వాత మాత్రమే పెళ్ళి గురించి ఆలోచించాలని, ఆడపిల్లల భావాలకు గౌరవం ఇవ్వాలన్నారు.సునీతా విలియమ్స్ అనే మహిళ విజయవంతంగా అంతరిక్షంలో ఉండి వచ్చారని, అంతరిక్షంలో మహిళలు అడుగుపెట్టిన నేటి హైటెక్ యుగంలోనూ కొంత మంది ఆడపిల్లలపై వివక్ష చూపడం దురదృష్టకరమని అన్నారు. స్త్రీ పురుషుల మధ్య వ్యత్యాసం సమాజంలో తొలగించాలని, అమ్మాయి పుడితే అదృష్టంగా భావించాలని సూచించారు.జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలిపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నేడు ప్రారంభిస్తున్నామని అన్నారు. ప్రతి రంగంలో మహిళలు రాణించి సత్తా చాటుతున్నారని అన్నారు.

ఆడపిల్ల పుట్టిన వారి ఇంటికి అధికారులు వెళ్లి స్వీట్ బాక్స్ అందజేసి, ఇంట్లో అమ్మాయి పుడితే అదృష్టం అనే భావన ప్రజల్లోకి బలంగా వెళ్లేలా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.అనంతరం బానోతు కృష్ణవేణి, అత్తగారైన బాణోత్ ఇందిరా మాట్లాడుతూ, ఈరోజు మాకు చిరస్మరణీయమైన రోజు అని, జిల్లా కలెక్టర్ మా ఇంటికి వచ్చి మా అమ్మాయిని ఆశీర్వదించడం గొప్ప అనుభూతి అని, జిల్లా కలెక్టర్ చెప్పిన విధంగా అమ్మాయిని మంచిగా చదివించి ఉన్నత స్థానానికి ఎదిగేలా కృషి చేస్తామని, మా అమ్మాయి పెద్దైన తర్వాత కలెక్టర్ ఇచ్చిన సర్టిఫికెట్ చూపెట్టి ఈనాటి విషయాలు తెలుపుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే. రామ్ గోపాల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి అయిన జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, డి.హెచ్.ఈ.డబ్ల్యూ సమ్రీన్, తహసిల్దార్, అంగన్వాడి టీచర్లు గ్రామస్తులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఐ కరుణాకర్ బదిలీని ఆపాలి

**-పోలీస్ అధికారి కరుణాకర్ పై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలి**

**-సింగనమల టూ మెన్ కమిటీని తక్షణమే రద్దు చేయాలి**



**అంతపురంజిల్లా/మార్చి26(జర్నలిస్ట్ వార్త):**
సింగనమల నియోజకవర్గం బుక్కరాయ సముద్రం మండలం కేంద్ర లో ఉన్న పోలీస్ స్టేషన్ లో సీఐ గా పని చేస్తున్న కరుణాకర్ బదిలీని ఆపాలని, సింగనమల నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన టు మెంట్ కమిటీని రద్దు చేయాలని అనంతపురం నగరంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం ఎదుట దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు అనంతరం అనంతపురం అడిషనల్ ఎస్పీ కి వినతిపత్రం అందజేశారు. అనంతరం దళిత ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ నీతి నిజాయితతో పనిచేస్తున్న సీఐ కరుణాకర్ ని ఏ ఆర్ కు బదిలీ చేయడం అన్యాయమని అన్నారు. బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలో మట్కా,జూదము ఇతర చట్ట వ్యతిరేక పనులను అరికట్టినందుకు సీఐ కరుణాకర్ పై కక్ష సాధింపు పాల్పడి సిఐ కరుణాకర్ పై లేనిపోని ఆరోపణలు చేయడం కరెక్ట్ కాదని అన్నారు. సిఐ కరుణాకర్ పై బదిలీని తక్షణమే ఆపి పోస్టింగ్ ఇవ్వాలని అన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు,అంతపురం నగర బందుకు కూడా పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలి

**- అవసరమైతే వ్యవసాయ బావులను అద్దెకు తీసుకున్నా పర్వాలేదు**

**- మంచినీటి సమస్యలు తలెత్తకుండా చూడాలి - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**



**వరంగల్/మార్చి25(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా అన్నారు. బుధవారం నల్లబెల్లి మండలంలోని రామతీర్థం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఏర్పాటు చేసిన భూమి పూజలో జిల్లా కలెక్టర్ పాల్గొని ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని కోరారు. మార్చి 31లోపు బేస్మెంట్ లెవెల్ పూర్తి చేసుకున్నట్లయితే లక్ష రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అధికారులు లబ్ధిదారులతో మాట్లాడి పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి నేరుగా తీసుకురావాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా క్యాప్చర్ చేసి జియో ట్యాగింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి పకడ్బందీగా నిర్వహించాలన్నారు. వేసవికాలం రావడంతో గ్రామాల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. అవసరమైతే వ్యవసాయ బావులను అద్దెకు తీసుకొని మంచినీటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. అనంతరం కలెక్టర్ మండలంలోని నరక్కపేట మిషన్ భగీరథ పంప్ హౌస్ సందర్శించి, అక్కడున్న నీటి సమస్యలు పరిష్కరించుటకు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఇందిరమ్మ హౌసెస్ పిడి గణపతి, తహశీల్దార్ ఉప్పు కృష్ణ, ఎంపీడీఓ నరసింహమూర్తి, మిషన్ భగీరథ ఏ.ఇ, ఏపీఓ వెంకటనారాయణ, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# ఆధారాలతో మరింత లోతుగా దర్యాప్తు

**పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ మృతి... కేసు వివరాలు వెల్లడించిన ఎస్పీ**

**హైదరాబాద్‌కు చెందిన ప్రవీణ్ మృతదేహాన్ని కొంతమూరు వద్ద గుర్తించినట్లు వెల్లడి**

**అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు వెల్లడి**

**పోస్టుమార్టాన్ని వీడియో రికార్డింగ్ చేశామన్న ఎస్పీ నరసింహ కిషోర్**

**సోమవారం రాత్రి ప్రమాదం జరిగినట్లు గుర్తించామన్న ఎస్పీ**



రాజమహేంద్రవరం మార్చి25(జర్నలిస్ట్ వార్త): పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ మృతికి సంబంధించిన వివరాలను తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్ తిరుమలగిరి సమీపంలోని ఎస్‌బీహెచ్ కాలనీకి చెందిన పాస్టర్ ప్రవీణ్ కుమార్ మృతదేహాన్ని రాజమహేంద్రవరం శివారు కొంతమూరు వద్ద రోడ్డు పక్కన నిన్న ఉదయం స్థానికులు గుర్తించారు. ప్రవీణ్ రోడ్డు ప్రమాదంలో చనిపోలేదని, ఆయనను హత్య చేశారని పాస్టర్లు ఆందోళనకు దిగారు.ప్రభుత్వం స్పందించి విచారణకు ఆదేశించింది. ఈ క్రమంలో ఎస్పీ నరసింహ కిషోర్ ఈ కేసు వివరాలను వెల్లడించారు. రోడ్డు పక్కన మృతదేహం పడి ఉందని పోలీసులకు స్థానికులు సమాచారం అందించినట్లు తెలిపారు. మృతదేహం పక్కనే సెల్‌ఫోన్ గుర్తించారు. ఆయన ఫోన్ నుండి చివరి కాల్ రామ్మోహన్ ఆర్జేవైకి వెళ్లినట్లు గుర్తించారు. రామ్మోహన్‌కు ఫోన్ చేయగా వచ్చి మృతదేహాన్ని చూసి, పగడాల ప్రవీణ్ కుమార్‌దిగా గుర్తించారు.ప్రవీణ్ హైదరాబాద్‌లో ఉంటున్న విషయం తెలిసి, అక్కడ ఉంటున్న కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. ప్రవీణ్ బావమరిది నిన్న వచ్చి అనుమానాస్పద మృతిగా ఫిర్యాదు చేయడంతో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. ఘటనా స్థలంలో డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంతో ఆధారాలను సేకరించినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్‌తో విచారణ జరిపించాలని నిర్ణయించినట్లు తెలిపారు.డాక్టర్ల బృందంతో పోస్టుమార్టం చేయించామని, ఈ ప్రక్రియ మొత్తాన్ని వీడియో రికార్డింగ్ చేయించామని వెల్లడించారు. కొవ్వూరు టోల్ గేట్ సమీపంలో ప్రవీణ్ ద్విచక్రవాహనంపై వెళుతున్నట్లు గుర్తించామని ఎస్పీ తెలిపారు. సోమవారం రాత్రి గం. 11.43 నిమిషాలకు రోడ్డు ప్రమాదం జరిగినట్లు సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా గుర్తించామని తెలిపారు. సేకరించిన ఆధారాలతో మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.విచారణ కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించి ఎవరి దగ్గరైనా ఆధారాలు ఉంటే ఇవ్వాలని సూచించారు. పోస్టుమార్టం అనంతరం నిరసన తెలుపుతున్న వారిని ఒప్పించి మృతదేహాన్ని హైదరాబాద్‌కు పంపించామని వెల్లడించారు.

# కొడాలి నానికి అస్వస్థత

**-గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స**



అమరావతి,మార్చి25(జర్నలిస్ట్ వార్త):
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ మంత్రి కొడాలి నాని అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయనకు తీవ్రమైన గ్యాస్ట్రిక్ సమస్య రావడంతో దానికి చికిత్స కొనసాగుతోంది. మంగళవారం రాత్రి ఉన్నట్టుండి గ్యాస్ట్రిక్ సమస్య రావడంతో ఆసుపత్రికి వెళ్లారు. వైద్యపరీక్షల తర్వాత ఆయనకు చికిత్సను అందిస్తున్నారు. కొడాలి నాని ఆరోగ్య పరిస్థితిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. కొడాలి నాని అస్వస్థతకు గురయ్యారనే వార్త తెలియగానే వైసీపీ నేతలు ఆయనను పరామర్శించేందుకు, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పేందుకు ఏఐజీ ఆసుపత్రికి వస్తున్నారు. ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కొడాలి నానిని మాజీ మంత్రి పేర్ని నాని పరామర్శించారు. కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. 2019లో గుడివాడ నుండి ఎమ్మెల్యేగా 4వ సారి విజయం సాధించిన కొడాలి నాని వైసీపీ ప్రభుత్వంలో పౌరసరఫరాల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ప్రతిపక్షాలపై విమర్శలు చేసే మంత్రుల్లో కొడాలి నాని ముందుండే వారు. ముఖ్యంగా చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ లపై తీవ్ర పదజాలంతో కొడాలి నాని విరుచుకుపడేవారు. 2024 ఎన్నికల్లో పరాజయం తర్వాత ఆయన పూర్తిగా సైలెంట్ మోడ్ లోకి వెళ్ళిపోయారు. కొడాలి నాని అస్వస్థతకు గురయ్యారన్న వార్తతో పార్టీ నేతలు, అభిమానులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థనలు చేస్తున్నారు.

# దీపం-2 పథకాన్ని సద్వినియోగం చేసుకోండి : నాదెండ్ల



అమరావతి,మార్చి25(జర్నలిస్ట్ వార్త):
పేదల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. దీపం-2 పథకంలో భాగంగా తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ మార్చి 31 వరకే అవకాశం ఉందని ఇప్పటి వరకు పొందని వారు వెంటనే బుక్ చేసుకోవాలని ఆహార పౌరసరఫరాల, వినియోగదారుల నాదెండ్ల మనోహర్ సూచించారు. ప్రతి పేద ఆడబిడ్డకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇస్తామన్న హామీ మేరకు కూటమి ప్రభుత్వం సరఫరా చేస్తోందన్నారు. ఇప్పటి వరకు 98 లక్షల మంది తొలి ఉచిత గ్యాస్ సిలిండర్స్ వినియోగించుకున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఏపీలో సూపర్ సిక్స్ హామీని కూటమి సర్కార్ నిలబెట్టుకుంటోందన్నారు. ఉచిత సిలిం డర్ కావాల్సిన వారు సాధారణ పద్ధతిలో ముందుగా సొమ్ము చెల్లించవలసి ఉంటుందన్నారు. పట్టణ ప్రాంతాల్లో బుక్ చేసిన 24 గంటల లోపు.. గ్రామీణ ప్రాంతాల్లో అయితే 48 గంటల లోపు గ్యాస్ డెలివరీ చేస్తారని మంత్రి నాదేండ్ల అన్నారు. ఆ తర్వాత సిలెండర్ డెలివరీ అయిన 48 గంటల్లోపు చెల్లించిన పూర్తి సొమ్మును లబ్దిదారుల ఖాతాల్లో తిరిగి జమ అవుతుందన్నారు. ఒక సంవత్సరంలో 3 గ్యాస్ సిలిండర్లు ఇలా ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. అయితే వీటిని ఒకేసారి కాకుండా నాలుగు నెలలకు ఒకసారి బుక్ చేసుకునే అవకాశం కూడా ఉందని మంత్రి చెప్పారు.

# పిఠాపురం ఆర్వోబికి నిధులు

## థ్యాంక్స్ చెప్పిన పవన్ కల్యాణ్



అమరావతి,మార్చి25(జర్నలిస్ట్ వార్త):
ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నియోజకవర్గం పిఠాపురం ప్రాంతంలో రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి రూ. 59.70 కోట్లు కేంద్రం మంజూరు చేసింది. అలాగే నిర్మాణానికి పాలనాపరమైన అనుమతులు ఇచ్చింది. దీనిపై పవన్ స్పందిస్తూ%ో% ఎన్నికల సమయంలో తాను ఈ రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి హామీ ఇచ్చానని గుర్తు చేశారు. ఇప్పుడు ఆ హామీ నెరవేరుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు..ఉప్పాడ-సామర్లకోట రహదారిలో రైల్వే క్రాసింగ్ కారణంగా ప్రజలు తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పవన్ చెప్పారు. ఈ బ్రిడ్జ్ పూర్తయితే వాహన రాకపోకలు సులభతరం అవుతాయని%ో% ప్రజల ప్రయాణ సమయం సులభతరం అవుతుందని అన్నారు. కేంద్ర రహదారి మౌలిక వసతుల నిధి 'సేతు బంధన్' పథకంలో భాగంగా ఈ నిర్మాణాన్ని చేపట్టినట్టు తెలిపారు. నిధులు మంజూరు చేసిన ప్రధాని మోదీ, కేంద్ర రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు. వంతెన నిర్మాణం త్వరగా పూర్తికావాలని ఆశిస్తున్నానని తెలిపారు.

# టూరిజం అభివృద్ధి ఎప్పటికీ అవసరమే

**ఆనాడు చెప్పిన మాటలను అపార్థం చేసుకున్నారు**

**రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలి**

**కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు సూచన**




అమరావతి,మార్చి25(జర్నలిస్ట్ వార్త):
టూరిజం అభివృద్ధి గురించి తాను ఆనాడు చెబితే ఎద్దేవా చేశారని, కానీ ఇప్పుడు అంతా గుర్తుకు చేసుకుని, తనవాదనకు బలం చేకూర్చారని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. తాను చెప్పిన మాటలను 30 ఏళ్ల తర్వాత తెలంగాణ అసెంబ్లీలో గుర్తు చెయ్యడం సంతోషం అన్నారు. గతంలో ఏ ఇజం లేదు టూరిజం ఒక్కటే అని తాను మాట్లాడితే తీవ్ర విమర్శలు చేశారన్నారు.. కలెక్టర్ల సమావేశంలో ఈ అంశాన్నే ప్రస్తావించారు సీఎం.. టూరిజంపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు..తెలంగాణ అసెంబ్లీలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన వ్యాఖ్యలపై ఏపీ కలెక్టర్ల సదస్సులో రెండో రోజు చర్చ జరిగింది.. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో టూరిజంపై చేసిన వ్యాఖ్యలను తెలంగాణ సభలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రస్తావించారు.. ఇప్పుడు సమాజంలో ఏ ఇజం లేదు.. ఉన్నదంతా టూరిజమే అని నాడు చంద్రబాబు అనేవారు అంటూ చెప్పుకొచ్చారు కూనంనేని.. చంద్రబాబు నాడు ఇజంపై చెప్పిన మాటే నిజం అంటూ తెలంగాణ సభలో అభిప్రాయపడ్డారు ఎమ్మెల్యే కూనంనేని.. అయితే, పత్రికలో వచ్చిన ఆ వార్తను కలెక్టర్ల సదస్సుల్లో టూరిజం అంశంపై మాట్లాడుతూ ప్రస్తావించారు సీఎం చంద్రబాబు.. ఏ ఇజం లేదు అని నేను నాడు అంటే కమ్యూనిస్టులు నాపై విరుచుకుపడ్డారు.. నాపై విమర్శలు చేశారు.. ఇప్పుడు తెలంగాణలో శాసన సభ్యుడు మాట్లాడతూ ఖర్చు లేని ఇజం టూరిజమే అంటూ నేడు స్టేట్‌మెంట్ ఇచ్చారు అని గుర్తుచేశారు.. తాను చెప్పిన మాటలను, తన ఆలోచనలను అర్థం చేసుకోవడానికి 30 ఏళ్లు పట్టింది అంటూ నవ్వుతూ వ్యాఖ్యానించారు.. అయితే, ఇప్పుడు అంత సమయం లేదని.. త్వరగా ప్రాజెక్టులు తెచ్చి.. ప్రజల జీవితాల్లో మార్పులు తేవాలని సీఎం చంద్రబాబు న్నారు.. రాష్ట్రంలో ఇటు రాయలసీమ నుంచి అటు- ఉత్తరాంధ్ర వరకు టూరిజం అభివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయన్న చంద్రబాబు.. కలెక్టర్లు జిల్లాల వారీగా టూరిజం అభివృద్ధి ప్రాజెక్టులపై శ్రద్ధ పెట్టాలని సూచించారు.. తద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని.. ఎకనమీ పెరిగి.. ప్రభుత్వ ఆదాయం పెరుగుతుందన్నారు.. ఎక్కువ ఖర్చు లేకుండా ఉపాధి కల్పించే రంగం టూరిజం అని వ్యాఖ్యానించారు.. ప్రతి జిల్లాలో కొన్ని ప్రత్యేకతలు ఉన్నాయని వాటికి అనుగుణంగా పనిచేస్తే టూరిజం పెద్ద ఉపాధి మార్గం అవుతుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు..

# జట్టులో చోటు దక్కలేదని తెలిసి ఎంతో బాధపడ్డా

## స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్



2025 ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో చోటు దక్కకపోవడంపై స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్ తొలిసారి స్పందించాడు. జట్టులో చోటు దక్కలేదని తెలిసి ఎంతో బాధ పడినట్లు పేర్కొన్నాడు. అది జీర్ణించుకోవడం చాలా కష్టం అయ్యిందని తెలిపాడు. కెప్టెన్ రోహిత్ శర్మ, మేనేజ్?మెంట్ జట్టుకు ఏది మంచిదో అదే ఆలోచిస్తారని అన్నాడు. మంగళవారం గుజరాత్-పంజాబ్ మ్యాచ్‌కు ముందు సిరాజ్ ఈ కామెంట్స్ చేశాడు. 'ఇంటర్నేషనల్ ప్లేయర్లు అన్ని ఐసీసీ టోర్నమెంట్‌ల్లో ఆడాలని అనుకుంటారు. నేను కూడా అలానే అనుకుంటా. ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక కాలేదని తెలిశాక చాలా బాధపడ్డా. అది జీర్ణించుకోలేకపోయాను. కానీ, రోహిత్ భాయ్ జట్టుకు ఏది ఉత్తమమో అదే చేస్తాడు. అతడికి చాలా అనుభవం ఉంది. దుబాయ్ పిచ్‌లపై పేసర్ల ప్రభావం తక్కువగా ఉంటుందని అతడికి తెలుసు. అందుకే కెప్టెన్‌గా స్పిన్నర్లకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాడు. ఏదైతే నేం ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచాం. అది సంతోషం' అని సిరాజ్ అన్నాడు.ఛాంపియన్స్ ట్రోఫీ- ఐపీఎల్ మధ్యలో బ్రేక్ తనకు ప్రాక్టీస్ చేసుకునేందుకు ఉపయోగపడిందని అన్నాడు. 'కొంతకాలంగా నేను బ్రేక్ లేకుండా క్రికెట్ ఆడుతున్నా. అయితే మ్యాచ్‌ల్లో ఆడుతున్నప్పుడు మన తప్పులను తెలుసుకోలేము. అందుకే ఈ బ్రేక్‌ను వాడుకున్నా. ఫిట్‌నెస్, ప్రాక్టీస్‌పై దృష్టి పెట్టాను' అని పేర్కొన్నాడు. అయితే భారత్ తమ మ్యాచ్‌లు ఆడే దుబాయ్ పిచ్‌లు స్పిన్నర్లకు అనుకూలం అని మేనేజ్‌మెంట్ భావించింది. అందుకే ఈ టోర్నీకి జట్టులో ఐదుగురు స్పిన్నర్లకు చోటు కల్పించింది. దీంతో సిరాజ్‌ను పక్కనపెట్టాల్సి వచ్చిందని రోహత్ అప్పుడే క్లారిటీ ఇచ్చాడు. కాగా, 2023 వన్డే, 2024 టీ20 వరల్డ్‌కప్ టోర్నీల్లో మాత్రం సిరాజ్‌కు చోటు దక్కింది.

# సునాయాసంగా..

## కోల్‌కతా బోణీ
## 8 వికెట్లతో రాజస్థాన్ చిత్తు
## డికాక్ (61 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్స్‌లతో 97 నాటౌట్)



క్లిష్టమైన వికెట్‌పై క్వింటన్ డికాక్ (61 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్స్‌లతో 97 నాటౌట్) సత్తాచాటడంతో.. డిఫెండింగ్ చాంప్ కోల్‌కతా నైట్‌రైడర్స్ ఖాతా తెరిచింది. బుధవారం జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా 8 వికెట్ల తేడాతో రాజస్థాన్ రాయల్స్‌ను చిత్తు చేసింది. తొలుత రాజస్థాన్ 20 ఓవర్లలో 151/9 స్కోరు చేసింది. ధ్రువ్ జురెల్ (33), యశస్వీ జైస్వాల్ (29), రియాన్ పరాగ్ (25) టాప్ స్కోరర్లు. వరుణ్ చక్రవర్తి, మొయిన్ అలీ, హర్షిత్ రాణా, వైభవ్ అరోరా తలో రెండు వికెట్లు పడగొట్టారు. అనంతరం ఛేధనలో కోల్‌కతా 17.3 ఓవర్లలో 2 వికెట్లకు 153 పరుగులు చేసి గెలిచింది. అంగ్‌క్రిష్ రఘువంశీ (22 నాటౌట్) రాణించాడు. డికాక్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

ఓపెనర్ డికాక్ తుదికంటా క్రీజులో నిలవడంతో.. మ్యాచ్ పూర్తిగా ఏకపక్షమైంది. రఘువంశీతో కలసి డికాక్ మూడో వికెట్‌కు 83 పరుగులు అజేయ భాగస్వామ్యం నెలకొల్పడంతో.. మరో 15 బంతులు మిగిలుండగానే నైట్‌రైడర్స్ గెలుపు గీత దాటింది. ఛేదనలో డికాక్, మొయిన్ అలీ (5) శుభారంభం అందించారు. ముఖ్యంగా డికాక్ పసలేని రాజస్థాన్ బౌలింగ్‌ను ఆడేసుకొన్నాడు. అయితే, ఏడో ఓవర్‌లో లేని పరుగు కోసం ప్రయత్నించిన అలీ రనౌట్ కావడంతో.. తొలి వికెట్‌కు 41 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. మధ్య ఓవర్లలో కెప్టెన్ రహానె (18)తో కలసి డికాక్ జట్టును ఆదుకొనే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో 10 ఓవర్లకు నైట్‌రైడర్స్ 70/1 స్కోరు చేసింది. కానీ, ఆ తర్వాతి ఓవర్‌లో హసరంగ బౌలింగ్‌లో రహానె క్యాచవుట్ అయినా.. సిక్స్‌తో అర్ధ శతకం పూర్తి చేసుకొన్న డికాక్ దూకుడు పెంచాడు. మరోవైపు రఘువంశీ చక్కని సహకారం అందించడంతో.. సాధించాల్సిన రన్‌రేట్ తగ్గుతూ వచ్చింది. 18 బంతుల్లో 17 పరుగులు కావల్సి ఉండగా.. ఆర్చర్ బౌలింగ్‌లో డికాక్ ఫోర్, రెండు సిక్స్‌లతో మ్యాచ్‌ను ఫినిష్ చేశాడు. కానీ, సెంచరీకి మూడు పరుగుల దూరంలో నిలిచిపోయాడు.

కోల్‌కతా బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు పడగొట్టడంతో.. తడబడిన రాజస్థాన్ ఓ మాదిరి స్కోరుకే పరిమితమైంది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాయల్స్‌కు ఓపెనర్లు జైస్వాల్, సంజూ శాంసన్ (13) నిలకడైన ఆరంభాన్నిచ్చారు. తొలి ఓవర్‌లోనే వీరిద్దరూ చెరో బౌండ్రీతో ఖాతాలు తెరిచారు. ఆ తర్వాతి ఓవర్‌లో జాన్సన్ బౌలింగ్‌లో జైస్వాల్ 4, 6తో దూకుడు పెంచాడు. కానీ, వేగంగా ఆడే ప్రయత్నం చేస్తున్న శాంసన్‌ను అరోరా అవుట్ చేయడంతో.. తొలి వికెట్‌కు 33 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఆ తర్వాత వన్‌డౌన్‌లో వచ్చిన కెప్టెన్ పరాగ్, మరో ఓపెనర్ జైస్వాల్‌తో కలసి రెండో వికెట్‌కు 34 పరుగుల భాగస్వామ్యంతో ఆదుకొనే ప్రయత్నం చేశాడు. పరాగ్ మూడు సిక్స్‌లతో జోరు చూపడంతో పవర్‌ప్లేను రాజస్థాన్ 54/1తో ముగించింది. అయితే, మధ్య ఓవర్లలో స్పిన్నర్లు వరుణ్, మొయిన్ ఎంట్రీతో రాజస్థాన్ టపటపా వికెట్లు చేజార్చుకొంది. రెండు పరుగుల తేడాతో పరాగ్, జైస్వాల్ పెవిలియన్ చేరారు. పరాగ్‌ను వరుణ్ అవుట్ చేయగా.. జైస్వాల్‌ను మొయిన్ పెవిలియన్ చేర్చాడు. హసరంగ (4), నితీష్ రాణా (8) కూడా స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు. ఈ దశలో ఆరో వికెట్‌కు 28 పరుగులు జోడించిన జురెల్, శుభమ్ దూబే (9) టీమ్ స్కోరును సెంచరీ మార్క్ దాటించారు. అయితే, దూబేను అరోరా వెనక్కిపంపాడు. డెత్ ఓవర్లలో జురెల్, హెట్‌మయర్ (7)ను హర్షిత్ అవుట్ చేశాడు. కానీ, జోఫ్రా ఆర్చర్ (16) రెండు సిక్స్‌లు బాదడంతో.. టీమ్ స్కోరు కష్టంగా 150 దాటింది.



# డబ్బులుంటే క్రికెట్ మానేస్తా

## గ్లెన్ ఫిలిప్స్ కీలక వ్యాఖ్యలు




పక్షిలా గాల్లోకి ఎగురుతూ క్యాచ్‌లు పట్టడం.. పాదరసంలా కదులుతూ ఫీల్డింగ్ విన్యాసాలు చేయడం అంటే ప్రస్తుత క్రికెట్ లో గుర్తొచ్చే పేరు గ్లెన్ ఫిలిప్స్. అతడు డైవ్‌లు చేస్తూ క్యాచ్‌లు పట్టేస్తుంటే ప్రేక్షకులను మతి పోతుంటుంది. అయితే తాజాగా అతడు తాను క్రికెటర్ కాకపోయి ఉంటే ఏం అయ్యేవాడో వివరించాడు. ఇంకా క్రికెట్ లో రిటైర్మెంట్ అయ్యాక తానేం చేయాలనుకుంటున్నాడో తెలిపాడు. మైదానంలో ఫీల్డింగ్ చేసేటప్పుడు గాల్లోకి ఎగిరి ఎలా అయితే క్యాచులు పట్టడం ఎలా అయితే ఇష్టమో.. నిజజీవితంలోనూ గాల్లోకి ఎగరడమంటే బాగా ఇష్టమని చెప్పాడు ఫిలిప్స్. "గాల్లో ఎగరడం, ప్రయాణించడమంటే చాలా ఇష్టం. ఒకవేళ నేను క్రికెట్ ఆడకపోయి ఉంటే, అలానే ప్రపంచంలోని డబ్బంతా నా దగ్గర ఉంటే, నా జీవితంలో నేను పైలెట్ అయ్యేవాడిని. నా జీవితాన్ని కూడా పైలెట్ తోనే ముగించేవాడిని. నాకు గాల్లో ఉండటమంటే చాలా ఇష్టం." అని అన్నాడు. "పైలట్ గా ఉండటానికి సంబంధించిన విధానాలు, రేడియో కమ్యూనికేషన్స్ సహా అతడి చుట్టు ఉండే వాతావరణం అన్నీ బాగా ఇష్టపడతాను. ముఖ్యంగా విమానాన్ని హ్యాండిల్ చేయడాన్ని బాగా ఆస్వాదిస్తాను. నిజంగా నాకు తెలీదు మరి అది అంటే అంత ఎందుకు ఇష్టమో. నేనే కాదు విమానాన్ని ప్రేమించే వారు ఎవరైనా సరైన కారణం చెప్పలేరు. అయినా విమానంలో ప్రయాణించడం, ఎగరడం అనేది మనుషులు ఎప్పటి నుంచో కోరుకున్న అనుభూతే. కాబట్టి, నేను కూడా దానిని అతీతుడిని ఏమీ కాదని భావిస్తున్నాను. " అని వెల్లడించాడు. తాను క్రికెట్ లో రిటైర్మెంట్ అయ్యే సమయానికి కావాల్సినంత డబ్బు సంపాదించలేకపోతే, పైలెట్ గా మారుతానని చెప్పాడు ఫిలిప్స్. "క్రికెట్ తర్వాత నేను ఏదైనా నచ్చిన పని చేస్తూ ఆనందంగా గడపాలనే కోరిక ఉంది. అందులో పైలెట్ కూడా ఒకటి. అసలు క్రికెట్ తర్వాత కూడా ఏదైనా పని చేయాల్సి వస్తే అది పైలెట్ గా మాత్రమే చేసేందుకు మొదటి ప్రాధాన్యత ఇస్తాను. లేదంటే ఏ పనిపై పై ఆధారపడకుండా పర్వత ప్రాంతాల్లో సమయం గడపగలిగితే అది నాకు అందమైన జీవనం అవుతుంది." అని పేర్కొన్నాడు. ఇకపోతే గాల్లోకి ఎగిరి క్యాచులు పట్టడం తనకు సహజంగా వచ్చిన ప్రతిభ అని చెప్పాడు ఫిలిప్స్. అలానే తాను సాధన చేస్తూ శ్రమిస్తానని కూడా చెప్పాడు.

# ఢిల్లీ హైకోర్టులో 'నాట్కో'కు ఊరట




న్యూఢిల్లీ: హైదరాబాద్ కేంద్రంగా పని చేసే నాట్కో ఫార్మాకు ఢిల్లీ హైకోర్టులో పెద్ద ఊరట లభించింది. అరుదైన వ్యాధుల చికిత్సకు ఉపయోగించే 'రిస్‌డిప్లాన్' అనే పేటెంట్ ఔషధాన్ని ప్రజా ప్రయోజనాల దృష్ట్యా జెనరిక్ రూపంలో తయారు చేసి విక్రయించేందుకు న్యాయమూర్తి జస్టిస్ మినిపుష్కరణ అనుమతించారు. ఈ ఔషధాన్ని ప్రస్తుతం స్విస్ ఫార్మా కంపెనీ రోచే భారత్‌లో మార్కెట్ చేస్తోంది. వెన్నుపూస, మెదడులోని నరాల క్షీణతకు కారణమయ్యే స్పైనల్ మస్కులర్ అట్రోఫీ (ఎస్‌ఎంఏ) అనే అరుదైన వ్యాధి చికిత్సలో ఈ ఔషధాన్ని ఉపయోగిస్తారు. స్విస్ కంపెనీ ప్రస్తుతం ఈ ఔషధంతో కూడిన ఒక్కో సీసాను రూ.6 లక్షల చొప్పున విక్రయిస్తోంది. ఇరవై కిలోల కంటే ఎక్కువ బరువు ఉన్న ఒక్కో ఎస్‌ఎంఏ రోగికి ఈ సీసాలోని ఔషధం 12 రోజులకు మాత్రమే సరిపోతుంది. అంటే సంవత్సరానికి 30 సీసాల చొప్పున ఏటా రూ.1.8 కోట్లు కేవలం ఈ ఔషధం కొనుగోలుకే సరిపోతుంది. దీంతో విస్తృత ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నాట్కో ఫార్మా జెనరిక్ రూపంలో చౌకగా ఈ ఔషధాన్ని తయారు చేసేందుకు అనుమతిస్తున్నట్టు న్యాయమూర్తి ప్రకటించారు.

# బ్యాంకుల్లోని అన్-క్లెయిమ్డ్ డిపాజిట్లు రూ.78,000 కోట్ల పైమాటే..




న్యూఢిల్లీ: దేశంలోని బ్యాంకుల్లో అన్-క్లెయిమ్డ్ డిపాజిట్లు రూ.78,213 కోట్లు దాటాయని పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి. ఆర్‌బీఐ కొత్త మార్గదర్శకాలకు అనుగుణంగా బ్యాంకులు ఈ డిపాజిట్లను క్లెయిమ్ చేసుకునేందుకు సులభతర విధానాన్ని వచ్చే నెల నుంచి ప్రవేశపెట్టనున్నాయి. ఆర్‌బీఐ మార్గదర్శకాల ప్రకారం.. బ్యాంకులు తమ వెబ్‌సైట్‌లో అన్-క్లెయిమ్డ్ డిపాజిట్ల వివరాలను ఖాతదారుల వివరాలు, పబ్లిక్ సెర్చ్ ఫీచర్‌తో సహా ప్రదర్శించాల్సి ఉంటుంది. ఖాతాదారు లేదా నామినీ డిపాజిట్‌ను తిరిగి తీసుకునేందుకు స్టాండర్డ్ అప్లికేషన్‌తో పాటు డిక్లరేషన్ ఫామ్స్‌ను, సమర్పించాల్సిన డాక్యుమెంట్ల వివరాలను కూడా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలి. డిపాజిట్ సొమ్మును క్లెయిమ్ చేసుకునే దరఖాస్తుదారు తన పేరు, మొబైల్ నంబరు, చిరునామా వంటి వివరాలను అప్లికేషన్‌లో పొందుపర్చాల్సి ఉంటుంది. అనంతరం, సంబంధిత బ్యాంకు శాఖ దరఖాస్తును తనిఖీ చేసి, సొమ్మును సెటిల్ చేస్తుందని ప్రభుత్వ రంగ బ్యాంక్ ఉన్నతోద్యోగి ఒకరు వెల్లడించారు. అన్‌లైన్ ద్వారా అన్-క్లెయిమ్డ్ డిపాజిట్ల రికవరీ విధానం వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుందని ఉన్నతాధికారి పేర్కొన్నారు. ప్రస్తుతం అన్-క్లెయిమ్డ్ డిపాజిట్లను ఆర్‌బీఐకి చెందిన ఉద్గమ్ పోర్టల్‌లో చెక్ చేసుకోవచ్చు. అనంతరం సంబంధిత బ్యాంక్ బ్రాంచ్‌ను సంప్రదించి సొమ్మును క్లెయిమ్ చేసుకోవచ్చు.రూ.45,000 కోట్లు ప్రత్యేక ఫండ్‌కు బదిలీ: ప్రభుత్వ రంగ బ్యాంకులు 2019-20 నుంచి 2024-25 (గత ఏడాది డిసెంబరు 31 వరకు) మధ్య కాలంలో రూ.45,000 కోట్లకు పైగా అన్-క్లెయిమ్డ్ డిపాజిట్లను ఆర్‌బీఐ నిర్వహణలోని డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ (డీఈఏ) ఫండ్‌కు బదిలీ చేశాయి. కేంద్ర ఆర్థిక శాఖ స్వయంగా ఈ విషయాన్ని లోక్‌సభకు వెల్లడించింది. సేవింగ్, కరెంట్ ఖాతాల్లో 10 ఏళ్లపాటుగా క్రియారహితంగా ఉన్న సొమ్మును లేదా కాలపరిమితి ముగిసి 10 ఏళ్లయిన టర్మ్ డిపాజిట్లను బ్యాంక్‌లు అన్-క్లెయిమ్డ్ డిపాజిట్లుగా వర్గీకరిస్తాయి.

# గోల్డ్ మానిటైజేషన్ స్కీమ్‌కు కేంద్రం స్వస్తి

## బ్యాంకులు కొనసాగించవచ్చని ఆర్థిక శాఖ స్పష్టీకరణ




న్యూఢిల్లీ: మారుతున్న మార్కెట్ పరిస్థితుల దృష్ట్యా బుధవారం నుంచి గోల్డ్ మానిటైజేషన్ స్కీమ్ (జీఎంఎస)ను నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించుకుంది. బ్యాంకులు మాత్రం 1-3 ఏళ్ల కాలపరిమితితో కూడిన స్వల్పకాలిక గోల్డ్ డిపాజిట్ పథకాలను కొనసాగించవచ్చని మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో కేంద్ర ఆర్థిక శాఖ స్పష్టం చేసింది. గత ఏడాది నవంబరు వరకు జీఎంఎస్ ద్వారా 31,164 కిలోల బంగారం సమీకరణ జరిగింది.



# మెగాస్టార్ 'శంకర్ వరప్రసాద్'?
## దర్శకుడు అనిల్ రావిపూడి అప్‌డేట్

మెగాస్టార్ చిరంజీవితో సినిమాపై దర్శకుడు అనిల్ రావిపూడి అప్‌డేట్ ఇచ్చారు. ఫైనల్ స్క్రిప్ట్ పూర్తయిందని ట్వీట్ చేశారు. "చిరంజీవి గారికి నా కథలో పాత్ర 'శంకర్ వరప్రసాద్'ని పరిచయం చేశాను. ఆయనకు కథ బాగా నచ్చింది. ఇంకెందుకు లేటు, త్వరలో ముహూర్తంతో చిరునవ్వుల పండగబొమ్మకి శ్రీకారం" అని తన ట్వీట్‌లో అనిల్ రావిపూడి రాసుకొచ్చారు. కాగా, ఉగాదికి ఈ ప్రాజెక్టు పూజా కార్యక్రమాలు జరుపుకోనుందని సమాచారం. ఆ తర్వాత జూన్‌లో రెగ్యులర్ షూట్‌కు వెళ్తుందని తెలుస్తోంది. వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో ఈ మూవీ ఉంటుందని ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. ఇక చిరు కూడా యువ దర్శకుడు వశిష్ఠ డైరెక్షన్‌లో చేస్తున్న విశ్వంభర మూవీ షూటింగ్ పూర్తి చేశారు. సో.. తన తర్వాతి ప్రాజెక్టుగా అనిల్ రావిపూడి చిత్రం షూటింగ్‌లో జాయిన్ అవుతారని సమాచారం. అలాగే శ్రీకాంత్ ఓదెలతో కూడా ఒక మూవీ చేయనున్నారు. కాగా, అనిల్ రావిపూడి ఈ ఏడాది సంక్రాంతికి విక్టరీ వెంకటేశ్‌తో 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో భారీ హిట్‌ను తన ఖాతాలో వేసుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమా ఏకంగా రూ. 300కోట్లకు పైగా కలెక్షన్లు కొల్లగొట్టడం విశేషం. దీంతో చిరు, అనిల్ కాంబోపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

# 'ది ప్యారడైజ్' కౌంట్‌డౌన్ పోస్టర్..
## అదిరిపోయిన నాని రా అండ్ రస్టిక్ లుక్!



'దసరా' తర్వాత హీరో నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న సినిమా 'ది ప్యారడైజ్'. వచ్చే ఏడాది మార్చి 26న ఈ సినిమాను విడుదల చేయనున్నట్లు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఇవాళ్టితో మూవీ రిలీజ్‌కు సరిగ్గా ఏడాది సమయం ఉన్నందున '365 రోజులు' అంటూ ఓ కొత్త పోస్టర్‌ను హీరో నాని తన 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ఈ పోస్టర్‌లో నాని ఒంటిపై చొక్కలేకుండా గన్ పట్టుకుని రగడ్ లుక్‌లో అదిరిపోయారు. ఇక ఇటీవల ఈ చిత్రం నుంచి 'రా స్టేట్‌మెంట్' పేరుతో ఓ వీడియోను విడుదల చేసింది చిత్రం యూనిట్. ఈ టైటిల్ కు తగ్గట్లుగానే ప్రచార చిత్రంలో వినిపించిన డైలాగ్స్, నాని లుక్, గెటప్ అన్నీ ఊరమాస్ గా ఉన్నాయి. ముఖ్యంగా రెండు జడలతో రా అండ్ రస్టిక్ లుక్ లో నాని కనిపించిన తీరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. కాగా, ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాను రెండు భాగాలుగా విడుదల చేయాలని మేకర్స్ భావిస్తున్నట్లు సమాచారం. అయితే, దీనిపై అధికారికంగా మూవీ టీమ్ ఇప్పటివరకు ఎటువంటి ప్రకటనా చేయలేదు. ఈ సినిమా తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ, బెంగాలీ భాషలతో పాటు ఇంగ్లిష్, స్పానిష్ లాంటి విదేశీ భాషల్లోనూ ఒకేసారి రిలీజ్ కానుంది. ఈ పాన్ ఇండియా చిత్రాన్ని ప్రముఖ నిర్మాత సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. తమిళ యువ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ బాణీలు అందిస్తున్నారు.



## డిజాస్టర్ తరువాత మరో లక్కీ ఛాన్స్

సౌత్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్‌కు బాలీవుడ్ ఎంట్రీ పెద్ద నిరాశను మిగిల్చింది. అట్లీ దర్శకత్వం వహించిన తమిళ బ్లాక్‌బస్టర్ 'తెరి' ఆధారంగా తెరకెక్కించిన హిందీ చిత్రం బేబీ జాన్. అయితే ఈ సినిమా ద్వారా ఆమె హిందీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. ఇందులో ఆమెకు వన్ ఆఫ్ ది లీడ్ పాత్రే అయినా, సినిమా ఫెయిల్యూర్‌తో పాటు ఆమె నటన కూడా విమర్శలు ఎదుర్కొంది.వరుణ్ ధవన్, జాకీ ష్రాఫ్ లాంటి స్టార్‌లతో కూడిన భారీ బడ్జెట్ మూవీ అయినా, కేవలం రూ.39.28 కోట్లే వసూలు చేయడం అందరికి షాక్ ఇచ్చింది. ఇక దాదాపు రూ.160 కోట్ల బడ్జెట్ ఉన్న ఈ చిత్రానికి భయంకరమైన లాస్ కలిగించింది. ముఖ్యంగా కీర్తి సురేష్ పోషించిన డాక్టర్ మీర వర్మ పాత్ర ప్రేక్షకులలో ఎమోషనల్ కనెక్షన్ రాకపోవడం గమనార్హం. ఆమె నటనపై కూడా విమర్శలు వచ్చాయి. మహానటితో మెప్పించిన ఆమె ఈ సినిమాలో మెరుగ్గా కనిపించలేదన్న అభిప్రాయం స్పష్టంగా వ్యక్తమైంది. ఈ నేపథ్యం చూస్తే, బాలీవుడ్‌లో ఆమె ప్రయాణం ప్రారంభమవకముందే ముగిసినట్టేనా అనే అనుమానాలు కలుగడం సహజం. గతంలో కొంతమంది సౌత్ బ్యూటీలు బాలీవుడ్ లో క్లిక్కయిన కూడా ఎక్కువ కాలం నిలవలేదు. అలాంటిది ఫస్ట్ సినిమాకే 100 కోట్లు నష్టాలు రావడంతో అమ్మడిపై ఎవరు ఫోకస్ చేయరని కథనాలు వచ్చేశాయి. కానీ తాజాగా వస్తున్న ఓ వార్త మాత్రం ఆమె కెరీర్ పై కొత్త ఆసక్తిని రేకెత్తిస్తోంది. బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్‌తో కీర్తి కలిసి నటించే అవకాశం ఉందట. ఇది తుది అఫీషియల్ కాకపోయినా, ఇందుకు సంబంధించి బాలీవుడ్ వర్గాల్లో చర్చ సాగుతోందని సమాచారం. రణబీర్ కపూర్ ప్రస్తుతం లవ్ అండ్ వార్, రామాయణం, ధూమ్ 4 వంటి భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నా, ఒక కొత్త ఎమోషనల్ లవ్ స్టోరీ కోసం నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారని టాక్. ఆ ప్రాజెక్ట్‌కి కీర్తి ఎంపిక కావడం జరిగితే, ఆమెకు బాలీవుడ్‌లో రెండో అవకాశం లభించనుంది. ఈసారి మాత్రం బలమైన స్క్రిప్ట్, మల్టీ లేయర్డ్ పాత్రతో ప్రేక్షకులను ఆకట్టుకునే అవకాశముంది. దక్షిణాదిలో తన ప్రూవన్ స్కిల్స్ ఉన్నప్పటికీ, బాలీవుడ్ ప్రేక్షకులకు కీర్తి సురేష్ నటన సరైన కాన్వాస్‌లో చూపించాల్సిన అవసరం ఉంది. రణబీర్ లాంటి వెర్సటైల్ నటుడితో కలిసి నటించడం ఆమె కెరీర్‌కు మళ్లీ ఊపునిస్తే ఆశ్చర్యం లేదు. ఇక బాలీవుడ్‌లో ఆమె మళ్లీ బౌన్స్ బ్యాక్ అవుతుందో లేదో చూడాలి.



# నవ్వులు పూయిస్తున్న మ్యాడ్ స్క్వేర్ ట్రైలర్

నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ హీరోలుగా నటించిన 'మ్యాడ్' సినిమా ఎంత పెద్ద హిట్ అయిందో అందరికీ తెలిసిందే. ఈ సినిమాకు సీక్వెల్‌గా 'మ్యాడ్ స్క్వేర్' పేరుతో మరో సినిమా వస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్‌ను చిత్ర బృందం బుధవారం విడుదల చేసింది. కొద్దిరోజుల క్రితం విడుదలైన టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా పాటలు సూపర్‌హిట్ అయ్యాయి. తాజాగా విడుదలైన ట్రైలర్ కూడా ఆద్యంతం నవ్వులు పూయిస్తోంది. 'లడ్డు గాడి పెళ్లి'తో ప్రారంభమైన ఈ ట్రైలర్‌లో మన హీరోలు చేసిన ఫన్ మామూలుగా లేదు. ట్రైలర్ చూసిన అభిమానులు 'మ్యాడ్' కంటే ఈ సినిమానే పెద్ద బ్లాక్‌బస్టర్ అవుతుందని కామెంట్ చేస్తున్నారు. ఇక కల్యాణ్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నారు. మార్చి 28వ తేదీన సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

## అది కూడా తెలుసుకోకుండా ట్రోల్ చేస్తున్నారు: విష్ణు



మంచు విష్ణు హీరోగా తెరకెక్కుతున్న మైథలాజిక్, ఫాంటసీ చిత్రం 'కన్నప్ప'. ఈ సినిమా ప్రమోషన్స్‌లో విష్ణు ప్రస్తుతం బిజీగా ఉన్నారు. ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్లు, టీజర్, పాటలకు ఎంత మంచి స్పందన వచ్చిందో కొంత విమర్శలు కూడా వచ్చాయి. ముఖ్యంగా ఈ సినిమాలో చూపించిన లింగం ఆకారంపై పలువురు విమర్శలు చేశారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మంచు విష్ణు ఈ విషయంపై స్పందించారు.ప్రపంచంలో వాయు లింగం ఉన్న ఏకైక క్షేత్రం శ్రీకాళహస్తి అని.. అసలు శ్రీకాళహస్తి అనే పేరు ఎలా వచ్చిందో కూడా తెలుసుకోకుండా కొందరు విమర్శలు చేస్తున్నారని విష్ణు మండిపడ్డారు. గతంలో వచ్చిన సినిమాల్లో లింగాన్ని తమకు నచ్చిన విధంగా చూపించారని.. కానీ, తన సినిమాలో చూపించిన లింగాకారమే దేవాలయంలో ఉంటుందని పేర్కొన్నారు. ఒక ఆర్టిస్టు కొన్ని రోజుల పాటు శ్రమించి అక్కడి పూజారులతో మాట్లాడి లింగాన్ని డిజైన్ చేశారని.. దాని ఆధారంగానే మేము లింగాన్ని చూపించామని విష్ణు వెల్లడించారు.

# 'ఆర్‌సీ 16' నుంచి అదిరిపోయే బర్త్‌డే ట్రీట్!
### నేడు చరణ్ పుట్టినరోజు సందర్భంగా ఫస్ట్‌లుక్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'ఆర్‌సీ 16' నుంచి అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. నేడు చరణ్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా ఫస్ట్‌లుక్ ను ఉదయం 9.09 గంటలకు విడుదల చేయనున్నట్లు మేకర్స్ సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. ఈ మేరకు చెర్రీ "యుద్ధంలో నిర్భయుడు.. మనస్సులో కనికరం లేనివాడు.నేడు ఉదయం 9.09 గంటలకు కలుద్దాం" అంటూ ట్వీట్ చేశారు. ఇక ఈ చిత్రంలో చరణ్ సరసన కథానాయికగా బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ నటిస్తున్న విషయం తెలిసిందే. అలాగే శివరాజ్ కుమార్, బాలీవుడ్ నటుడు దివ్యేందు, జగపతి బాబు తదితరులు ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ మూవీకి ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, రత్నవేలు సినిమాటోగ్రాఫర్ గా పని చేస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్ పై వెంకట సతీశ్ కిలారు ఈ సినిమాను నిర్మిస్తున్నారు.




# జపాన్ అభిమానుల ప్రేమకు తారక్ ఫిదా..



జూనియర్ ఎన్‌టీఆర్‌కు జపాన్‌లో మంచి క్రేజ్ ఉన్న విషయం తెలిసిందే. అక్కడ విడుదలైన తారక్ గత చిత్రాలు 'బాద్‌షా', 'ఆర్‌ఆర్‌ఆర్' మంచి వసూళ్లు సాధించాయి. ఈ నేపథ్యంలోనే 'దేవర' సినిమాను మేకర్స్ జపాన్‌లో ఈ నెల 28న గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు.
ఈ సందర్భంగా జపాన్ వెళ్లిన ఎన్‌టీఆర్, దర్శకుడు కొరటాల శివ.. జపాన్ అభిమానులను కలవడంతో పాటు అక్కడి స్థానిక మీడియాలలో 'దేవర' ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈ క్రమంలో జపాన్ అభిమానుల ప్రేమకు ఫిదా అయిన తారక్ తాజాగా వారితో ఉన్న ఒక వీడియోను తన 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతా ద్వారా పంచుకున్నారు. "మీ ప్రేమతో నా మనసు నిండిపోయింది. జపనీస్ ప్రేక్షకులు మార్చి 28 నుంచి సినిమా హాళ్లలో 'దేవర'ని అనుభవించడానికి నేను వేచి ఉండలేను" అంటూ రాసుకోచ్చారు. ఇక దేవర పార్టు 1 గతేడాది సెప్టెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలై హిట్ టాక్ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. అలాగే దాదాపు రూ.500 కోట్లకు పైగా కలెక్షన్స్ కూడా రాబట్టింది.